

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 129 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 06, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# కిల్లర్స్‌ను కాపాడుతున్నది ఎవరు?



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

● కోట్ల మంది విశ్వాసుల మనోభావాల కన్నా హంతకులే ముఖ్యమా.!? ● మతకల్లోలను రెచ్చగొడుతున్నది విచారణ కమిటీనా, ప్రభుత్వమా.!? ● బిక్కుబిక్కుమంటూ భయాందోళనలో బ్రతుకుతున్న క్రైస్తవ సమాజం ● ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వాలే ప్రాణాలు తీఇస్తుంటే మతోనాథ్ములు పక....పక... నవ్వుతున్నారు ● పాస్టర్ ప్రాణం అంటే ప్రభుత్వానికి అంత అలుసా.... ● మూల్యం చెల్లించుకునే రోజు తప్పకుండా వస్తుంది తస్మాత్ జాగ్రత్త ● ప్రభుత్వం పరువు కాపాడుతామంటూ యాక్సిడెంట్‌గా చిత్రీకరిస్తున్నది ఎవరు? ● ఇటు కేసు విచారణ.... అటు నాయకుల ఆదేశాలు.... హెల్మెట్, మాస్క్ ధరించుకొని కొనసాగిస్తున్నట్లుగా ఉన్నాయి ● పాస్టర్‌ను ఎక్కడ పట్టుకున్నారు.. ఎక్కడ చంపారు.. ఎక్కడ పడేశారు వెల్లడించండి ● 300 సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న పోలీసు అధికారులకు హత్య కోణం కనిపించట్లేదా!? ● కావాలనే కనుమరుగు చేస్తున్నారా.. అధికార ప్రభుత్వం ఆదేశాలకు లొంగుతున్నారా.! ● సోషల్ మీడియాలో జరుగుతున్న ఆకృత్యపు కుట్రలను పోలీస్ అధికారులు ఎందుకు చేదించడం లేదు ● మాజీ ఎంపీకి నోటీసులిచ్చారు.... నిరసనలు తెలుపుతున్న క్రైస్తవులను అణచివేస్తున్నారు ● అధికారుల విచారణ అంటే ఇదేనా.! (● ఆంధ్రా హోం మంత్రి ఆదేశించిన విచారణ వివరాలు ఎక్కడ : డాక్టర్ బరిగెల శివ






హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల విచారణ అధికారులు హత్య అనే కోనాన్ని పరిగణలకు తీసుకుని విచారిస్తున్నారా!... యాక్సిడెంట్ గా చిత్రీకరించి కేసును మూసివేసే ఆధారాలను సృష్టిస్తున్నారా ఎటూ తేల్చలేకపోతున్నారని డాక్టర్ బరిగెల శివ తీవ్ర అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. కేసు విచారణ విషయంలో అధికారుల తీరు కేసును చేదించే విషయంలో ప్రభుత్వ నాయకుల ఆదేశాలు హెల్మెట్ మాస్కు ధరించుకొని కొనసాగిస్తున్నట్లుగా ఉందన్నారు. ఆధారాలను నివృత్తి పరచాల్సిన విచారణ అధికారులు క్రైస్తవ సమాజంపై విరుచుకుపడుతూ కేసు విచారణకు సంబంధించిన ఆధారాలను ఇవ్వండి అంటూ బెదిరింపులకు గురి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇన్ఫర్మేషన్ (ఏఐ) సాంకేతిక పరిజ్ఞానంతో తప్పుడు వీడియోలను సృష్టించి,చిత్రీకరించి వాటిని

వివరాలు 2లో

## హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక

సిఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ

విపక్ష నేత కెసిఆర్ గైర్హాజరు

వివరాలు 5లో



File Photo

## గచ్చీబౌలి భూములుపై దుష్ప్రచారం

2

కావాలనే ఫేక్ వీడయోల సృష్టి

అటవీ జంతువులకు ప్రాణహాని జరిగినట్లు చిత్రీకరణ

ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి




## రామానాయుడు స్టూడియోస్‌కు నోటీసులు

వివరణ తరవాత ప్రత్యక్ష చర్యలు

విశాఖపట్టణం,ఏప్రిల్5(జై భీమ్ న్యూస్):

విశాఖపట్నంలోని రామానాయుడు స్టూడియోకు నోటీసులు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెండు వారాల సమయం ఇస్తామని, వారి వివరణ తర్వాత చర్యలు ఉంటాయని అన్నారు. రామానాయుడు స్టూడియోకు చిత్ర నిర్మాణ పరిశ్రమ, స్టూడియో నిర్మాణం కోసం ప్రభుత్వం 34 ఎకరాలకు పైగా భూమిని కేటాయించింది. అందులో 15.17 ఎకరాలు హౌసింగ్ లేఅవుట్ కోసం మార్పు చేయాలని స్టూడియో యాజమాన్యం కోరింది. అది నిబంధనలకు విరుద్ధమని.. నోటీ-సులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ వివరించారు. రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై ఇటీ-వల రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. నివాస స్థలాలుగా మార్పు చేయాలని తలపెట్టిన 15.17 ఎకరాల భూ కేటాయింపు రద్దు చేయాలని నిర్ణయించింది. నిర్దేశిరచిన ప్రయోజనం కోసం ఇచ్చిన భూమిని అప్రయోజనం కోసం వినియోగిస్తే రద్దు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోదియా ఉత్తర్వులు జారీ చేశారు. సిసోదియా ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తాజాగా నోటీ-సులు జారీ చేసేందుకు సిద్ధమయ్యారు.

## మహిళల స్టాళ్లను పరిశీలించిన సిఎం చంద్రబాబు

మహిళా పథకాలతో ఉన్నతంగా ఎదగాలని సూచన

బాలికల వసతి గృహం సదర్శించి విద్యార్థులతో ముచ్చట్లు

అమరావతి,ఏప్రిల్5(జై భీమ్ న్యూస్):


బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చందర్లపాడు మండలం, ముప్పాళ్లలో శనివారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమం సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ, ఎస్‌సీ కార్పొరేషన్, విభిన్న ప్రతిభావంతుల శాఖ తదితర శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఎస్‌సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన సెర్ప్ ఉన్నతి వడ్డీలేని రుణాల మంజూరుకు సంబంధించిన స్టాల్‌ను సందర్శించి.. మహిళలతో మాట్లాడారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా వివిధ కేటగిరీలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు రూ. 3,40,200 విలువైన ఉపకరణాలు అందించారు. ఒక్కో -ట్రై సైకిల్ రూ. 60 వేలు కాగా.. రూ. 1,80,000 విలువైన మూడు బ్యాటరీ -ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. డిగ్రీ కోర్సులు చేస్తున్న నలుగురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కటి రూ. 35 వేలు విలువైన ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. ఒక్కొక్కటి రూ. 8,500 విలువైన రెండు వీల్‌ఛైర్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా రూ. 3,200 విలువైన వినికిడి యంత్రాన్ని లబ్ధిదారునికి అందించారు. ఇకపోతే ముప్పాళ్లలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి ముప్పాళ్ల వెళ్లిన సీఎం చంద్రబాబు గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ధేశిరచిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు.




## బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళి

హైదరాబాద్,ఏప్రిల్ 5(జై భీమ్ న్యూస్):


మాజీ ఉప ప్రధాన మంత్రి డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని సిఎం రేవంత్ తదితరులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. బషీర్ బాగ్ లోని ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీలు వి .హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు కూడా నివాళి అర్పించారు.



## నేటి భద్రాద్రి కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం

5

సీతారామ కళ్యాణోత్సవ వేడుకలు



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# 'కిల్లర్లను' కాపాడుతున్నది ఎవరు ?

మొదటి పేజీ తరువాయి

సోషల్ మీడియాలో కుట్రపూరితంగా పోస్టులు చేస్తూ దుర్భాషలాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతి పైన భరించరాని పరభాషతో కామెంట్స్ ను పోస్ట్ చేస్తున్న వ్యక్తులపై మాత్రం పోలీసు అధికారులు కఠినమైన చర్యలు చేపట్టలేకపోతున్నారన్నారు. జరిగిన సంఘటన పరిస్థితులకు దగ్గరగా విచారణ చేయాల్సిన అధికారులు సత్యదూరమైన అంశాలను పరిగణలోకి తీసుకొని కేసును విచారిస్తున్నట్లుగా సోషల్ మీడియాలో వికృతంగా ట్రోల్స్ అవుతున్నాయన్నారు. కేసును విచారిస్తున్న అధికారులకు కేసు విషయంలో జరిగిన సంఘటన వివరాలను బయటపెట్టడానికి కాలయాపన చేస్తున్నారంటే కేసు విచారణలో పారదర్శకత పాటిస్తున్నారని ఎలా నమ్మమంటారన్నారు. ఒకవైపు ప్రభుత్వం విచారణను పారదర్శకంగా చేయాలని ఆదేశాలిస్తున్నట్లు సమాజానికి తెలుపుతూనే లోలోపలా యాక్సిడెంట్ గా చిత్రీకరించి మూసివేయాలని కుట్రలను పన్నుతున్నారని బాహ్య సమాజం భావిస్తుందన్నారు.? నిజాయితీగా కేసు విచారించడానికి 300 సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నమని తెలుపుతున్న పోలీస్ అధికారులు మద్యం షాపులో మార్ట్ లో మందుకున్న వ్యక్తుల ఛాయాచిత్రాలను ఆర్టిఫిషియల్ ఇన్ఫర్మేషన్ తో చూపించగలరా అంటూ సూటిగా అడిగారు. ఆంధ్రప్రదేశ్ హోం శాఖా మంత్రి ఆదేశించిన పాస్టర్ మృతి కేసు కోణంలో మొబైల్ ఆధారంగా విచారించమని తెలిపినప్పటికీ నేటికీ పోలీసు అధికారులు మొబైల్ విచారణ కోణానికి సంబంధించిన ఆధారాలను బయట పెట్టకపోవడం హోం శాఖ మంత్రి ఆదేశాలను దిక్కరించినట్లుగా ఉందన్నారు. మృతి జరిగిన సంఘటన స్థలంలోని ఆధారాల ఆనవాళ్లు లేకుండా చేయడం వల్ల కేసును నీరుగారుస్తామనుకోవడం ఎవ్వరి బాబు తరం కాదన్నారు. కేసును యాక్సిడెంట్ గా మార్చాలంటే ఈ మాత్రం కష్టపడక తప్పదన్నారు. కేసు విచారణలో ప్రధాన అంశాలను పక్కనపెట్టి మద్యం సేవించి వాహనం నడిపినాడు అనే కోణంలో యావత్ సమాజాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారంటే కేసు విచారణ ఎంత దుర్మార్గంగా కొనసాగుతుందో అశేష ప్రజానీకం అర్థం చేసుకోవాలన్నారు. కేసు విచారణలో కాలయాపన జరుగుతున్నందున ప్రజలంతా విచారణపై అనుమానాలు పెంచుకునే ఆస్కారం తప్పకుండా ఉంటుందన్నారు. ఒక గజ్జి కుక్క ఊరంతా గజ్జి కుక్కలను కలిసినట్లుగా... పాస్టర్ మృతి పట్ల తప్పుడు ప్రచారాలు కొనసాగిస్తున్న వ్యక్తుల స్వభావం "ఆ" రీతిగా ఉందన్నారు. చట్టాలకు విలువకుండా పోలీసులపై భయం లేకుండా మార్ఫింగ్ ఆధారాలను పట్టుకొని సోషల్ మీడియాలో ఎలక్ట్రానిక్ మీడియాలో జరుగుతున్న బూతు పురాణానికి కారకులైన వ్యక్తులను ప్రోత్సహిస్తున్నది ఎవరు అంటూ దానిని పోలీస్ అధికారులు ఎందుకు తీవ్రంగా పరిగణించలేకపోతున్నారన్నారు. వ్యక్తిని చంపడమే కాకుండా వ్యక్తిత్వాన్ని చంపుతూ వ్యవస్థను నాశనం చేస్తామంటే ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని పెద్దలు కూడా సోషల్ మీడియాలోని ఆధారాలను చిల్లర కామెంట్స్ ను ఏకీభవిస్తూ దిగజారి మాట్లాడడం తగదన్నారు. ప్రభుత్వం ఉన్నదే ప్రజలను కాపాడడానికి కానీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించడం కోసం కాదన్నారు. నిజాయితీగా పాస్టర్ మృతి కేసును ప్రభుత్వం తలుచుకుంటే 24 గంటల్లో చేదించగలరని కాకపోతే హత్య జరిగింది అన్న విషయం భాహ్య ప్రపంచానికి తెలిసిపోవడంతో ఎటు తేల్చలేక బిజీబిజీగా తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వంలోని ప్రధాన పెద్ద మనుషులు పాస్టర్ మృతిని చాలా సునాయాసంగా చాలా లైట్ గా తీసుకుంటున్నట్లుగా అర్థమయిపోతుందన్నారు. పాస్టర్ కుటుంబ సభ్యులు నిజమైన ఆధారాలను బయట పెడితే పాస్టర్ ప్రవీణ్ ను హతమార్చిన హంతకులతో ప్రాణహాని ఎక్కడ కలుగుతుందోనని భయంతో ఏమీ మాట్లాడలేకపోతున్నారన్నారు. ప్రధానంగా కొల్లేరు టోల్గేట్ దగ్గర బుల్లెట్ నడిపిన వ్యక్తిని పోలీసులు నిర్ధారించలేకపోవడం కేసు విచారణలో విడ్డూరమన్నారు. క్రైస్తవ సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేయాలంటే ప్రభుత్వం ఇంతలా ప్రయాస పడాలా అంటూ తీవ్రంగా విమర్శించారు. ప్రతిపక్షాలు పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల స్పందిస్తే ప్రభుత్వం తరఫున నాయకులు ప్రతిపక్షాలు అనవసరపు రాజకీయాలు చేస్తున్నాయని బహిరంగంగా విమర్శిస్తున్నప్పుడు కేసు విచారణలో ప్రభుత్వం చేస్తున్నది ఏమిటో భాగ్య సమాజానికి తెలపాలన్నారు. ప్రభుత్వం పాస్టర్ మృతి పట్ల బాధ్యత లేకుండా ప్రవర్తిస్తుందని సమాజానికి ఎప్పుడో అర్థమైపోయిందన్నారు. నరహంతకులను కాపాడడం కోసం హత్య గావించబడిన దృశ్యాలను ఎక్కడ బయటకు పొక్కకుండా అతివినయంగా జాగ్రత్త పడుతుండడం దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా చూస్తున్నామన్నారు. ప్రముఖ వ్యక్తుల ప్రాణాలను ఏ విధంగా సునాయాసంగా చంపగలమో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిని చూస్తుంటే సమాజానికి క్లియర్గా అర్థం అయిపోయి దిమ్మతిరుగుతుందన్నారు. కేసు విచారణను..... విచారణ కోణంలో కొనసాగించకుండా ద్వంద వైఖరిని ప్రదర్శిస్తున్నట్లుగా స్పష్టమైపోతుందన్నారు. భాహ్య సమాజం, క్రైస్తవ సమాజం, విశ్వసించిన విచారణ అధికారులు కూడా మౌనాన్ని ప్రదర్శిస్తూ యాక్సిడెంట్ గా చిత్రీకరించేందుకు తీవ్రంగా కృషి జరగడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. న్యాయం చేయమని ప్రయాసపడుతూ,ప్రాధేయపడుతున్న, క్రైస్తవ సమాజాన్ని అవహేళనగా ,చులకనగా అవమానకరంగా చూస్తూ బెదిరింపులకు గురిచేయడాన్ని విచారణ కోణంలో భాగం అనుకుంటే చేసేదేమీ లేదన్నారు. విచారణపై నమ్మకం లేకనే న్యాయస్థానాలను ఆశ్రయించడానికి సిద్ధపాటు జరుగుతుందన్నారు. ఒక కేసు విచారణ సిఐడికిగాని సిబిసిఐడి వరకు తీసుకెళ్లడానికి కారణాలు అవుతున్నాయి అంటే అది ముమ్మాటికి ఒకటి ప్రభుత్వ లోపం రెండవది అధికారుల విచారణ లోపమని స్పష్టంగా కనిపిస్తాయన్నారు. హత్య అనే కోణంలో విచారణ చేస్తున్నారా.... అనేది స్పష్టంగా తేలాలన్నారు. రహదారుల గుండా ప్రయాణం పొడుగుతా బుల్లెట్ బండిని నడిపిన కిల్లర్లు ఎవరంటూ సమాజం ప్రశ్నిస్తుందన్నారు. పాస్టర్ మొబైల్ టవర్ లోకేషన్ ఆధారాలను విచారణలో వెలుగులోకి వచ్చిన మొబైల్ స్విచ్ ఆఫ్ మొబైల్ స్విచ్ ఆన్ ఆధారాలను ఎందుకు దాస్తున్నారు. వాటిని ఏమైనా కనుమరుగు చేస్తున్నారా... సమాజానికి తెలుపుతారా అంటూ సూటిగా అడిగారు. హత్యకు సంబంధించిన సాక్షాదారాలను అన్నిటిని హత్య చేయాలని చూస్తే క్రైస్తవ సమాజం ఇన్వెస్టిగేషన్ పోలీస్ అధికారుల కన్నా దారుణంగా పసిగట్టగలదన్న సంగతిని మర్చిపోవద్దన్నారు. రాష్ట్ర టెక్నాలజీని ఉపయోగించి ప్రభుత్వం విచారణ చేస్తుంటే క్రైస్తవ సమాజం ప్రపంచ టెక్నాలజీని ఉపయోగించి కేసు ఆధారాలను క్రైమ్ సీను కాపాడుకోగలదన్నారు. కేసు విచారణపై నిజా నిజాలను నివృత్తి పరచాల్సిన బాధ్యత మొదటగా ప్రధానంగా ప్రభుత్వానిది..... రెండవదిగా విచారణ అధికారులదే అన్నారు. ప్రభుత్వం హత్య విచారణ కోణాన్ని విచారింపజేసి పరువు కాపాడుకుంటుందా లేదంటే కుట్రలో భాగంగా యాక్సిడెంట్ అని తేల్చేసే పనిచేస్తుందా చూడాలన్నారు. మొత్తం మీద పాస్టర్ "హత్య" కేసులో అంతకులదే "హవా" అంటూ హంతకులను కాపాడుతున్న అధికార యంత్రాంగానికి ప్రశ్నిస్తే కోపం వస్తుందన్నారు. క్రైస్తవాన్ని అణిచివేయాలనుకుంటే పాస్టర్లను ఇంత కిరాతకంగా చంపాలా అంటూ సూటిగా హెచ్చరించారు. అన్ని సవ్యంగా సర్దుకున్నాక యాక్సిడెంట్ అని నిర్ధారించేసి చేతులెత్తేస్తే సరిపోతుందనుకుంటే ముమ్మాటికి పొరపాటన్నసంగతిని మర్చిపోవద్దన్నారు. ఆంధ్ర రాష్ట్ర హోం మంత్రి ఆదేశాలకే విచారణ దిక్కు లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏంటో ప్రభుత్వమే తేల్చాలన్నారు. క్రైస్తవ సమాజంతో పాటు మానవత్వం కలిగిన ప్రతి ఒక్కరిని పాస్టర్ హత్య ఫ్రీ ప్లాన్డ్ మర్డర్ అని దానిని సమాజం బలంగా విశ్వసిస్తున్నందున వాళ్ళు జీర్ణించుకో లేకుండా వాళ్ళందరి మనసును చిదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

**కసాయిగాళ్ళు చేసిన "హత్య"కు కాపలాదారులు "ఎవరు."మరో కథనంలో**

# రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

**జపాన్‌లో వారం రోజుల పర్యటన**
**15నుంచి సిఎం రేవంత్ బృందం పర్యటన ఖరారు**

హైదరాబాద్,ఏప్రిల్5(జై భీమ్ న్యూస్):

రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి మరోమారు విదేశీ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరాయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌ఫో2025'కు సిఎం రేవంత్ హాజరుకానున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ- కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతోపాటు- జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు- సిఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టు-బడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు- దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రీయల్ ఎక్స్ పో-2025'లో సిఎం రేవంత్ టీ-మ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పెవిలియన్‌ను అన్ని రాష్ట్రాలు సంయుక్తంగా వినియోగించుకుంటూ, ప్రతి రాష్ట్రానికి రోజు వారీగా - టైమ్ స్లాట్ కేటాయించనున్నారు. తెలంగాణకు ప్రత్యేకంగా రెండు రోజుల పాటు అవకాశం లభించింది. ఈ సందర్భంగా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాల గురించి అక్కడి పారిశ్రామికవేత్తలకు తెలియజేయనున్నారు. ఈ ఎక్స్ పోకి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరుకానున్నారు. కేంద్రం కేటాయించిన పెవిలియన్‌లో తెలంగాణ ప్రభుత్వ స్టాల్‌ను ఏర్పాటు- చేయనున్నారు. ఇది రాష్ట్రానికి పెట్టుబడుల రాబాటలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో పలు కంపెనీలను పెట్టుబడుల నిమిత్తం తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించిన విషయం తెలిసిందే. జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూలైలో సిఎం రేవంత్‌రెడ్డి అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక మరోవైపు, ఇటీవల వైరల్ అయిన హెచ్సీయూ భూముల అంశం గురించి మీడియా ప్రశ్నించగా, మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ ... ఆ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది, కాబట్టి నేను దానిపై మాట్లాడలేనని పేర్కొన్నారు.

# గచ్చీబౌలి భూములుపై దుష్ప్రచారం

**కావాలనే ఫేక్ వీడియోల సృష్టి**
**అటవీ జంతువులకు ప్రాణహాని జరిగినట్లు చిత్రీకరణ**
**ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,ఏప్రిల్5(జై భీమ్ న్యూస్):

హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యుయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మిర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. వివాదాస్పదమైన హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల కేసులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించారు. చెట్లను నరికివేయడంతో అక్కడి వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు ఏఐ వీడియోలు సృష్టించడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను పసిగట్టే ఫొరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌టూల్స్‌ను సమకూర్చుకోవాలన్నారు.

# రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

**పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు**
**పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్,ఏప్రిల్5(జై భీమ్ న్యూస్):

రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రతినిధుల సదస్సులో పార్క్ హయత్ లో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. తెలంగాణ ఎంఎస్‌ఎంఈలు ప్రపంచస్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని పేర్కొన్నారు. జహీరాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులకు 6 అంతర్జాతీయ కంపెనీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా మార్చుతామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు-కు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు-బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు-బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్‌ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు- చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

**చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం సన్న బియ్యం పంపిణీ పథకం**
**ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలకు పెద్దపీట**
**పేద ప్రజల పక్షాన నిలిచే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం**
**అటవీ,పర్యావరణం,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ**




**వరంగల్:(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్ లో రేషన్ దుకాణాలను లబ్ధిదారులకు సన్న బియ్యం అందించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని లబ్ధిదారులు కూడా దానిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల దళారీ వ్యవస్థ ఏర్పడి రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అమ్ముకుని సొమ్ము చేసుకునే వారిని నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రతి లబ్ధిదారుడు సన్నబియాన్నే వినియోగించుకుంటూ అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అయిందని మంత్రి సురేఖ తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు.

# బాబూజీ సాధించిన గొప్ప విజయం మన జీవితానికి స్ఫూర్తిగా నిలవాలి







**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

బాబూ జగ్జీవనరామ్ మనందరికీ మార్గదర్శకుడని, ఆయన జీవితం మనకు స్ఫూర్తి కావాలి అని కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు మహదేవపుర నియోజకవర్గంలోని మహాదేవపుర దళిత సంఘం తరపుర సామ్రాట్ అశోక మరియు బాబు జగ్జీవనరామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన బాటలో నడిచే ప్రయత్నం చేస్తూ ఆయనకు నివాళులర్పిస్తున్నామన్నారు. హరిత విప్లవానికి ఆద్యుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని మహాదేవపుర దళిత సంఘం నాయకులు హూడి వార్డ్ భగని హోటల్ హాలులో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడుతూ బాబూజీ నిర్వహించని ఖాతా లేదనే సామెత. భారత ఉప ప్రధానిగా, బాబు జగ్జీవనరామ్ సమాచార మరియు ప్రచార, రవాణా, రైల్వేలు, కార్మిక మరియు పునరావాసం, ఆహారం, వ్యవసాయం, సహకారం, నీటిపారుదల మొదలైన శాఖలను విజయవంతంగా నిర్వహించారు, ముఖ్యంగా రక్షణ మంత్రిగా 1970-74 నిర్వహించారు. ఆయన విధేయత మనందరికీ స్ఫూర్తిదాయకం, డాక్టర్ బాబూ జగ్జీవన రామ్ నిలువెత్తు జాతీయ నాయకుడు, స్వాతంత్ర్యం మరియు సామాజిక న్యాయ పోరాట యోధుడు. కుల వర్గాల ప్రజలకు రాజ్యాంగపరంగా న్యాయం జరిగేలా పోరాడారు. సమర్ధవంతమైన పరిపాలనతో మన ముందు ఆదర్శంగా నిలిచారు. వ్యవసాయ మంత్రిగా ఆయన చేసిన వినూత్నమైన మరియు విశిష్ట సేవలకు దేశం ఆయనను 'హరిత విప్లవానికి నాంది' అని పిలిచింది. భావి భారత దేశానికి ఆయన ఈరోజు మనందరికీ ఆదర్శం. కార్యక్రమంలో మహాదేవపుర దళిత సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, మహాదేవపుర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నటరాజ్, నాయకులు విక్రమ్, దేవరాజ్, ఎస్ కె వెంకటేష్, హూడి చిన్ని, ముని మారప్ప, శ్రీకాంత్ రావణ్, విజయన్, మాదేశ్, షబానా, శోభా తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధరల పెంపుపై ఆమ్ ఆద్మీ పార్టీ నిరసన

**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**

ఆమ్ఆద్మీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం గుండప్ప ఆధ్వర్యంలో బెంగళూరు నగరంలోని ఫ్రీడమ్ పార్క్ వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు.ఇటీవల పెట్రోలు-డీజిల్ ధరలు, విద్యుత్, నీటి ధరలు, మెట్రో, ఆస్తిపన్ను, టోల్, వీసా ఫీజులు, రైతుల పంపుసెట్లు తదితరాలను కేంద్ర భాజపా, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు పెంచడం ప్రజానీకాన్ని పగటి దోచుకోవడం లాంటిది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రభుత్వ ఖజానా నింపుకునేందుకు తుగ్లక్ తరహా పన్నులు వేసి అన్ని రేట్లు పెంచి, పనుల సాకుతో అవినీతికి పాల్పడుతున్నాయని సీతారాం గుండప్ప ఆందోళన వ్యక్తం చేశారు. నిరసనలో పాల్గొన్న బెంగళూరు నగర అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఈ చర్యకు వ్యతిరేకంగా పార్టీ ఓటర్ల వద్దకు వెళ్లి ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దీని ద్వారా ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైంది అని అన్నారు. నిరసనలో రాష్ట్ర కోశాధికారి ప్రకాష్ నేడుంగడి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్రయ్య నవలి మఠం, బెంగళూరు నగర ప్రధాన కార్యదర్శి జగదీష్ చంద్ర, అశోక్ మృత్యుంజయ, శశిధర్ ఆరాధ్య, అనిల్ నాచప్ప, వీణా సరావు, సత్య వాణి, పుష్పకేశవ, డాక్టర్ ఎల్లప్ప, జగదీష్‌బాబు, షమీర్‌ఖాన్, దొమ్మలూరు గురుమూరు తదితరులు పాల్గొన్నారు. అంతేకాకుండా




సిద్దూతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త

**దళితుల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయులు**
**స్వాతంత్ర్య సమర యోధులు**

**ఐనవోలు:(జై భీమ్ న్యూస్)**

సమాజంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తని బరిగెల ఏలీయా అన్నారు.శనివారం నందనం గ్రామంలో ఎమ్మార్పిస్,ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు వారి చిత్ర పటానికి పూల మాలల తో ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పి వైఎస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు,కోతి సంపత్ గౌడ్,జున్న అశోక్ యాదవ్, బుద్ర ప్రశాంత్ గౌడ్ లు పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏలీయా మాట్లాడుతూ జగ్జీవన్ జాతికి చేసిన సేవలను శ్లాఘించి, జీవిత విశేషాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ జిల్లా సీనియర్ సీనియర్ నాయకులు మరుపట్ల దేవదాసు మాదిగ,ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు ఇసురం బాబు మాదిగ మండల ఇంచార్జీ బరిగెల ఏలియా మాదిగ,ఎమ్మార్పిస్ మండల ఉపాధ్యక్షులు బరిగెల ఆరోగ్యం మాదిగ, ఎమ్మెస్పీ ప్రధాన కార్యదర్శి అరూరి కుమార్ మాదిగ,ఎమ్మెస్పీ మండల ఉపాధ్యక్షులు బర్ల బాబు మాదిగ,రాంనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆకుల పెల్లి సాగర్ మాదిగ,మండల నాయకులు ఇసురం సుదర్శన్ మాదిగ,బర్ల షడ్రక్ పాస్టర్,ఆకుల పెల్లి సుధాకర్ మాదిగ,యాకర నారాయణ మాదిగ,బర్ల బాబు మాదిగ,యాకర. బాబు మాదిగ,లద్దునూరిఏలీయా మాదిగ,బర్ల నాగ రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# ఐనవోలులో ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు

**పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు**

**ఐనవోలు:(జై భీమ్ న్యూస్)**

మాజీ ఉప ప్రధాని,భరతమాత ముద్దుబిడ్డ, నవ భారత నిర్మాణ సారధి, డాక్టర్ బాబు జగజీవన రామ్ జయంతి సందర్భంగా ఎం. ఆర్. పి. ఎస్ ఐనవోలు మండల అధ్యక్షులు చింత అశోక్ ఆధ్వర్యంలో జగ్జీవన్రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతదేశ మొదటి కార్మికశాఖ మంత్రిగా, కార్మికుల కోసం, ఎన్నో రకాల భద్రతా సౌకర్యాలు కల్పించి, ఉద్యోగులను ప్రభుత్వ బిడ్డలుగా చూసుకున్న గొప్ప మానవతా మూర్తి బాబుజి. తపాలాశాఖ మంత్రిగా ప్రతి ఆఫీస్ లో పోస్ట్ మాస్టర్ మరియు తపాలా ఉద్యోగి నియమించి. తపాలా ఉద్యోగికి సైకిల్, యూనిఫామ్ మరియు గొడుగు సౌకర్యం కలిపించిన మహనీయ మంత్రి బాబుజి అని, విమానయానశాఖ మంత్రిగా, 18 ప్రైవేట్ విమాన సంస్థలను, ఒక్క సంతకంతో, ఎయిర్ ఇండియాగా జాతీయీకరణం చేసిన, గొప్ప సామజిక సామ్యవాది బాబుజి. రైల్వే శాఖ మంత్రిగా, గిరిజనులు అనబడేవారు, గిరికే పరిమితం కాకుండా, రైల్వే సంస్థలలో గిరిజనులకే కాంటీన్ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వటం జరిగింది.



వ్యవసాయ శాఖ మంత్రిగా, హరిత విప్లవానికి నాంది పలికిన పితామహుడు. రైతుల నుండి పంటను ప్రభుత్వమే సేకరించి, గోదాములలో దాచిపెట్టి (ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ), ఆహారం కోసం అలమటిస్తుండే ప్రాంతాలలో ప్రజా పంపిణి వ్యవస్థ (రేషన్ షాప్ ) ద్వారా, కుటుంబానికి సరిపడు ఆహార పదార్థాలను, తక్కువ రేటుకు ప్రభుత్వమే పంపిణి చేసేలా చేసి,అంతేగాక బ్యాంకులను జాతీయం చేయించి, రైతులకు రుణాలు ఇప్పించిన, ధీశాలి బాబుజి అని ఎస్సి ఎస్టీ వర్గాల ప్రజల రక్షణ కవచముగా ప్రివేన్షన్ ఆఫ్ అట్రోసిటీ అందించిన మహా మేధావి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జన్ను కుమారస్వామి మాజీ ఎంపిటిసి కల్పనా మధుకర్ గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగేల భాస్కర్ అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్ మాజీ ఉప సర్పంచ్ అడ్డగూడి సతీష్ మైనారిటీ సెల్ అధ్యక్షులు రహీం పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్, శ్రీను, ఇసాక్ జాన్సన్,యువ నాయకులు రవి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన ఎమ్మెల్యే నాగరాజు

**వృద్ధురాలని సహృదయ అనాధాశ్రమంలో చేర్పించిన ఎమ్మెల్యే**

**ఐనవోలు:(జై భీమ్ న్యూస్)**

మండల పరిధిలోని ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం పరిసర ప్రాంతాల్లో గత రెండు రోజుల నుంచి దిగిన వ్యవస్థలో ఉన్న వృద్ధురాలని ఐనవోలు గ్రామస్తులు చూసి స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకువెళ్లగానే వారు వెంటనే స్పందించి ఆ వృద్ధురాలని సహృదయ అనాధాశ్రమం నిర్వాహకులు మహమ్మద్ యాకూబి - చోటు తెలియజేయడంతో వారు ఎమ్మెల్యే నాగరాజు సూచన మేరకు వృద్ధురాలిని అనాధాశ్రమం తీసుకువెళ్లి వృద్ధురాలికి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఎంతోమంది వృద్ధులకు ఆసరాగా నిలుస్తున్న నిర్వాహకులను మహమ్మద్ యాకూబీ - చోటే ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గాప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్, జిల్లా నాయకులు జున్నపురెడ్డి రుగ్వేద రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బరిగేల భాస్కర్, మండల అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రహిమ పాషా, చింత అశోక్, మాజీ సర్పంచ్ జన్ను కుమరస్వామి, మండల నాయకులు రవీందర్, పరమేశ్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# రామరాజ్యం సుభిక్షంగా సాగింది

**ధర్మాచారణలో రాముడే ముందున్నారు**

**ఒంటిమిట్ట,ఏప్రిల్20(జై భీమ్ న్యూస్):**

శ్రీరామచంద్రుడిలోని ఆదర్శ గుణగణాలు నేటికి చెప్పుకుంటు న్నామంటే రామాయణం గొప్పతనం అది. వాల్మీకి తాను చూసిన రాముడి చరిత్రను కళ్లకు కట్టినట్లుగా రామాయంణం ద్వారా మనకు తెలియ చేశారు. రాముడు ధర్మాన్ని ఆచరించాడు కనుక రామాయణం అయ్యింది. రాముడు లాంటి రాజు, భర్త,సీతలాంటి బార్య అంటే ఇలా ఉండాలని కోరుకోవడం రామాయణ ఘనత మాత్రమేనని శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి అభిప్రాయపడ్డారు. రామాయణంలో రాముడి గుణగణాలు ఆదినుంచి చివరదాకా మనకు కనిపిస్తూనే ఉంటాయి. వనవాసానికి వెళ్లిన అన్న రామచంద్రుడిని వెతుక్కుంటూ భరతుడు వచ్చినప్పుడు ఆ అన్నకు, తమ్ముడికి నడుమ జరిగిన కుశల ప్రశ్నలలోనే శ్రీరాముడి ఆదర్శ గుణగణాలన్నీ కనిపిస్తాయి. ఒక వ్యక్తి బిడ్డగా తల్లిదండ్రులకు, శిష్యుడిగా గురువుకు, పాలకుడిగా ప్రజలకు లేదా ఉద్యోగస్థుడిగా ఉన్నతాధికారులకు ఎలా సేవలు చేయాలి, తన కర్తవ్యాలను ఎలా నిర్వర్తించాలి అనే విషయాలన్నీ ఈ సంభాషణలో కనిపిస్తాయని స్వామివారు అన్నారు. బిడ్డ తండ్రికి చక్కగా సేవలు చేయాలి. ఆ బిడ్డే రాజైతే అధిక శాస్త్రపరిజ్ఞానం కలిగిన వారు చెప్పిన కర్తవ్యబోధలను ఆచరిస్తుండాలి. శాస్త్రవిధి తెలిసిన పురోహితుడితో ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ యజ్ఞయాగాలు, హోమాలు చేయాలో అక్కడ వాటన్నిటినీ చేయిస్తుండాలి. దేవతలను, తల్లిదండ్రులను, గురువులను, వృద్ధులను, పండితులను, వైద్యులను గౌరవిస్తుండాలి. కేవలం తానొక్కడే ఆలోచించడం కానీ, లేదా తన ఆలోచనను బహిరంగంగా చిన్నాపెద్దా అందరిముందు ఉంచటం కానీ చేయకూడదు. ఎందుకంటే కేవలం ఒక్కడే ఆలోచించి నిర్ణయం తీసుకొన్నా ఆ నిర్ణయం సరిగా ఉండకపోవచ్చు. కనిపించిన వారందరితోనూ తన మనసులోని మాటను చెప్పి అందరితోనూ ఆలోచన చేసినా ఆ విషయాలు అందరికీ తెలిసిపోయి రహస్యం అని లేకుండా పోయే ప్రమాదం వస్తుంది. అందుకే ప్రతి వ్యక్తీ తెలివైన ఆంతరంగికులు కొద్దిమందితో మాత్రమే మంత్రాలోచన చేసి నిర్ణయాలు తీసుకొంటుండాలి. సకాలంలో చేసిన ప్రయత్నం కొద్దిపాటి శ్రమతోనే ఫలిస్తుంది. అందుకే నిర్ణయాలు చురుగ్గా తీసుకొం టుండాలి. ఉపాయం చేతకానీ, ఊహ చేతకానీ మంత్రులు చేసే ఆలోచనలు శత్రువులదాకా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తనకెంతటి అభిమానులైనా సరే మూర్ఖులను విడిచిపెట్టడమే మేలు. సమర్థులైన సేవకులను ఉత్తమమైన పనులకోసం, సామాన్యమైన సామర్థ్యం ఉన్నవారిని సామాన్యమైన పనులకోసం, అతితక్కువ సామర్థ్యం ఉన్నవారిని చిన్నచిన్న పనులకోసం ఉపయోగిస్తుండాలి. పాలకుడన్నవాడు సైన్యానికి తగినంత ఆహారాన్ని, ఎంత ఇవ్వాలో అంత జీతాన్ని ఎప్పటికప్పుడు ఇస్తుండాలి. జీతంకానీ, ఆహారంకానీ తగిన సమయంలో అందకపోతే సేవకులు పాలకుడి మీద కోపించి ఎదురుతిరుగుతారు. ఇక దాంతో ఎన్నెన్నో అనర్థాలు ముంచుకొస్తాయి. పాలకుడనేవాడు శత్రువుల విషయంలో తెలివిగా ప్రవర్తిస్తుండాలి. స్వదేశీయుడు, సమర్థుడు, కచ్చితంగా నిజం చెప్పేవాడు, సమయస్ఫూర్తి కలిగినవాడు అయిన పండితుడిని మాత్రమే దూతగా పెట్టుకోవాలి. శత్రువుల కదలికల విషయంలో ఎంతో మెలకువగా ఉండాలి. వ్యవసాయదారులు, గోసంరక్షణతో జీవితాన్ని గడిపేవారికి ఎప్పటికప్పుడు తగిన వసతులను కల్పిస్తూ రక్షణ ఇవ్వాలి. పాలకుడనేవాడు ధర్మమార్గంలో వెళుతూ ధర్మంగా ప్రజలను రక్షించాలి. అప్పుడే ప్రజలంతా ప్రభువుకు అనుకూలంగా ఉంటారు. ఇలాంటి పనులన్నీ భరతుడు చేస్తున్నాడా? లేదా? అని రాముడు కుశలప్రశ్నల నడుమ అడిగాడు. అంటే అలా ధర్మబద్ధంగా నడుచుకొనే పాలకుడు ప్రజల మెప్పు పొందితీరుతాడని అవగతమవుతుంది. ఇన్ని ధర్మవిశేషాలు, ఆదర్శ గుణాలు ఉన్నాయి కనుకనే రామచంద్రుడిని ఈనాటికీ అంతా ఆదర్శ ధర్మమూర్తి అని అంటున్నారు.



## హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ల ఎంపిక

**సిఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ**
**విపక్ష నేత కెసిఆర్ గైర్హాజరు**

**హైదరాబాద్,ఏప్రిల్ 5(జై భీమ్ న్యూస్):**

హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కమిషన్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావేశానికి దుమ్మాకొట్టారు. చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్లు అత్యంత కీలకమైన కమిషన్లు. హెచ్ఆర్సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్గా ఉండటంతో పాటు- పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీ-లో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ- సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీ-లో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ- సమావేశాలు ముగిశాయి. హెచ్ఆర్సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ- సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్కు సంబంధించిన సెలెక్షన్ కమిటీ- సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు- విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## పర్ణశాల రాముడి వనవాస క్షేత్రం

**ఆనాటి ఆనవాళ్లపై ప్రజల్లో నమ్మకం**

**భద్రాచలం,ఏప్రిల్5(జై భీమ్ న్యూస్):**

వనవాసకాలంలో రాములవారు సీతా, లక్ష్మణులతో కలిసి భద్రాద్రిలో నివాసమున్న పవిత్రనేల అని భక్తుల నమ్మిక. పర్ణశాల నుంచే అమ్మవారిని రావణాసురుడు అపహరించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. దీనికి సంబంధించిన ఆనవాళ్లూ ఉన్నాయి. రాముడు సీతసమేతుడై పర్ణశాలలో నివాసమున్న విషయం తెలుసుకొని రావణుడు ఇక్కడి నుంచే అమ్మవారు సీతను అపహరించారని రామాయణం చెబుతోంది. అనంతరం రాముల వారు సీత అన్వేషణకు బయలుదేరుతారు. రావణవధ అనంతరం అక్కడకు విచ్చేస్తానని భద్రునికి వరమిస్తాడు. కొంత కాలానికి రావణ వధ జరగడం, శ్రీరామ పట్టాభిషేకం వెంట వెంటనే జరిగిపోతాయి. భద్ర మహర్షి శ్రీరామ దర్శనం కోసం తపస్సు చేస్తాడు. భక్తుని తపస్సును గమనించిన వైకంఠరాముడు యావత్ వైకుంఠమే కదిలివచ్చిన రీతిలో భద్రుడికి ప్రత్యక్షయ్యాడు. తాను కొండగా వుంటానని తనపై స్వామివారు అధిష్టించాలని భద్రుడు కోరుకుంటాడు. భక్తుని కోరిక ప్రకారమే భద్రగిరిపై సీతాసమేతంగా స్వామి వెలిశారు. ఆ తరవాత భద్రాద్రిగా, భద్రాచలంగా ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందింది. గోల్కొండ రాజ్యంలో పాల్వంచ పరగణాకు కంచెర్ల గోపన్న తహశీల్దారుగా పనిచేస్తున్న సమయంలో పరమ రామభక్తుడైన గోపన్న భద్రగిరిపై వున్న శ్రీరామచంద్రప్రభువుకు ఆలయ నిర్మాణం చేయాలని తలుస్తాడు. ఈ క్రమంలో ప్రభుత్వ ఖజానాకు సంబంధించిన ధనాన్ని ఆలయనిర్మాణానికి వినియోగిస్తాడు. సమాచారం అందుకున్న గోల్కొండ పాలకుడు తానీషా అతన్ని బందీఖానాలో బందిస్తాడు. తానీషాకు రామ, లక్ష్మణులే మారువేషాల్లో వచ్చి స్వయంగా గోపన్న చెల్లించాల్సిన ధనం చెల్లించి అతన్ని విడిపించినట్టు పురాణ కథనాలు వెల్లడిస్తున్నాయి. చెరసాలనుంచి విడుదలైన గోపన్న తన జీవితాన్ని శ్రీరాముని సన్నిధిలోనే గడిపి భక్త రామదాసుగా చరిత్రలో నిలిచిపోయారు. శ్రీరాముడిపై ఆయన అనేక కీర్తనలను రాశారు. తానీషా కూడా రాముడు గొప్పతనాన్ని గుర్తించి ఆనాటి నుంచి రామకళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు పంపాడని చరిత్ర చెబుతోంది. ఆదే ఇప్పుడు ఆనవాయితీగా వస్తోంది. అంగరంగవైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు.

## ఒంటిమిట్టలో నవమి వేడుకలు

**కడప,ఏప్రిల్5(జై భీమ్ న్యూస్):**

శ్రీరామచంద్రుడు సీతా, లక్ష్మణ సమేతంగా వెలసిన క్షేత్రమే కడప జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయం.త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరాముడు ఇక్కడ నడిచినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. కలియుగంలో స్వామివారు శ్రీకోదండరామస్వామిగా తన భక్తులకు అభయమిస్తున్నారు. శ్రీరామునికి అనుంగు భక్తుడైన ఆంజనేయస్వామి విగ్రహం ఇక్కడ లేకపోవడం విశేషం. దీన్ని బట్టి చూస్తే ఆంజనేయుని రాకకు ముందే ఈ క్షేత్రంలో స్వామివారు విహరించినట్టు తెలుస్తోంది. వానరులలో బ్రహ్మజ్ఞాని జాంబవంతుడు. ఆయన ఎన్నో యుగాలను చూశారు. అనుభవశీలి, మేధావి, శ్రీరామచంద్రుని దర్శనం చేసుకున్న అనంతరం సీతారామ, లక్షణ విగ్రహాలను ప్రతిష్టించారు. కొద్దికాలానికి సంజీవరాయ మందిరంలో ఆంజనేయవిగ్రహాన్ని నెలకొల్పారు. కలియుగంలో ఈ ఆలయాన్ని 16వ శతాబ్దంలో ఒంటెడు, మిట్టడు అనే సోదరులు ఈ దేవాలయాన్ని నిర్మించినట్టు తెలుస్తోంది. వారిపేరుతోనే ఒంటిమిట్టగా ఈ గ్రామం ఖ్యాతిచెందింది. వీరి విగ్రహాలను కూడా ఆలయప్రాంగణంలో ఏర్పాటు చేశారు. చంద్రుని వెలుగుల్లో స్వామివారి బ్రహ్మోత్సవాలను ఇక్కడ నిర్వహించడం ఈ ఆలయ ప్రత్యేకత. దీని వెనుక ఒక పురాణగాథవుంది. క్షీరసాగర మథనం తరువాత మహాలక్ష్మీదేవి అమ్మవారిని నారాయణుడు తన సతీమణిగా స్వీకరించాడు. పగలు జరిగే స్వామివారి వివాహాన్ని తాను చూడలేకపోతున్నానని ఆమె సోదరుడు చంద్రుడు స్వామివారికి విన్నవించగా ఒంటిమిట్టలో వెన్నెల వెలుగుల్లో తన కల్యాణాన్ని వీక్షించవచ్చని వరమిచ్చాడు. దాని ప్రకారమే రాత్రిళ్లు ఇక్కడ స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. రాష్ట్ర విభజన అనంతరం కడప జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నారు. ఆలయ నిర్వహణ బాధ్యతలను కూడా తిరుమల తిరుపతి దేవస్థానం వారికి అప్పగించారు. అలయ నిర్మాణం విజయనగరవాస్తుశైలిలో అద్భుతంగా నిర్మితమైవుంటుంది. మూడు గోపురాలు సుందరంగా వుంటాయి. ఆలయం లోపల స్తంభాలు, గోడలపై సజీవమైన చిత్రకళను వీక్షించవచ్చు. విఘ్నేశ్వరుడు నాట్యభంగిమలో వుండి భక్తులకు ఆశీర్వచనం ఇస్తుంటాడు. 17వ శతాబ్దంలో ఈ ప్రాంతంలో పర్యటించిన ఫ్రెంచ్ యాత్రీకుడు టావెర్నియర్ ఆలయ గోపురం దేశంలోని పొడవైన గోపురాల్లో ఒకటని పేర్కొన్నారు. ఆలయాన్ని అన్నమయ్య సందర్శించి అనేక సంకీర్తనలు రచించారు. ఆంధ్ర మహాభాగవతాన్ని రచించిన పోతనామాత్యులు ఆ గ్రంథాన్ని ఇక్కడే స్వామివారికి అంకితమిచ్చారు.

## శ్రీరామనవమి సర్వ శ్రేయస్కరం

**ఉత్సాహం మధ్య కళ్యాణోత్సవాలు**

**భద్రాచలం,ఏప్రిల్5(జై భీమ్ న్యూస్):**

శ్రీరామనవమి పండుగ రోజే సీతారామ కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. భద్రాచలంలో ప్రత్యేకంగా కళ్యాణం జరగడం ఆనవాయితీగా వస్తోంది. కడప జిల్లా ఒంటిమిట్ట, రామతీర్థంలో కూడా కళ్యాణాలు జరుగబోతున్నాయి. శ్రీరామనవమి తొమ్మిది రోజుల పండుగగా కొందరు జరుపుకొంటారు. కొంతమంది పాడ్యమి నుంచి శ్రీరామనవమి వరకూ మరికొంత మంది శ్రీరామనవమి నుంచి వరుసగా తొమ్మిది రోజులు జరపటం కూడా కనిపిస్తుంది. నవమి ఉత్సవాల సందర్భంగా పెద్ద పెద్ద పందిళ్లు వేసి సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రబద్ధంగా జరిపించి ఎంతో వైభవంగా అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను పట్టణాలు, నగరాలలో, పల్లెల్లో కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. విధితో నిర్వహించుకోడానికి ముందుగా సీతారామ లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల విగ్రహాలను కానీ పటాన్ని కానీ పెట్టి పూజ చేయాలి. కొంతమంది హనుమత్ సమేతుడుగా సీతామాతతో ఉన్న శ్రీరామచంద్రమూర్తిని పూజిస్తుంటారు. పూజా ప్రదేశంలో పసుపు రాసిన పీట వేసి దాని మీద ముగ్గుదిద్ది, కుంకుమతో అలంకరించి ఆ పీట మధ్య భాగంలో చందనంతో అష్టదళ పద్మాన్ని వేయాలి. దానిమీద ఒక నూతన వస్త్రాన్ని పరిచి ఆ వస్త్రం మీద బియ్యం నలుచదరంగా ఉండేలాగా అంగుళం మందంలో పోయాలి. ఆ బియ్యం మధ్యలో ఒక కలశాన్ని పెట్టి దాని మీద కొబ్బరికాయను, ఆ కొబ్బరికాయకు ఎర్రటి వస్త్రాన్ని కిరీటంలో అమర్చాలి. కలశానికి పసుపు, కుంకుమ, చందనంతో చుట్టూ పెట్టి అలంకరించాలి. ఆ కలశంలో మామిడి ఆకులు వేయాలి. కలశానికి గంధంతోనూ, పూలు, అక్షతలతోనూ పూజ చేసి కలశం చుట్టూ అష్టదిక్పాలకులను, నవగ్రహాలను, అధిదేవత, ప్రత్యధి దేవత సహితంగా ఆవాహన చేసి మండపారాధన చేయాలి. ఈ పూజా మండపం అందంగా అలంకారంగా ఉండేందుకు ఎవరికి వారు తమ శక్తిని అనుసరించి అరటి పిలకలు, మామిడాకులు, లేత చెరకుగడలు అలంకరిస్తుంటారు. పూజా సమయంలో రామ అష్టోత్తర శతనామావళి, సీతా అష్టోత్తర శతనామావళి, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి చదువుతూ తులసీ, మారేడు, తమలపాకులతో పూజ చేయాలి. తులసీతో శ్రీరాముడిని, మారేడుతో సీతాదేవిని, తమలపాకులతో ఆంజనేయుడిని పూజించడం శ్రేయస్కరం. శ్రీసూక్తం, పురుషసూక్తం, విష్ణు సహస్రనామాలు పఠించాలి. నైవేద్యంగా చక్కెర పొంగలి, పానకం, వడపప్పు, మామిడిపళ్లు పెట్టి ఆనంద కర్పూర నీరాజనాన్ని సమర్పించాలి.

## మల్కాజిగిరి సమస్యలు పరిష్కరించండి

**మంత్రి శ్రీధర్బాబును కోరిన ఈటెల**

**హైదరాబాద్,ఏప్రిల్5(జై భీమ్ న్యూస్):**




మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సమస్యలను పరిష్కరించాలని మంత్రి శ్రీధర్బాబును.. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును ఈటల రాజేందర్ కలిశారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా, రోడ్లు సరిగా లేవని, చెరువులు మురికి కూపాలుగా మారాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైడ్రా పేరిట డబ్బులు వసూలు చేస్తున్న బ్లాక్మెయిలర్లపై దృష్టి సారించాలని కోరారు. చిన్న దేవాలయాలను కూడా దేవదాయశాఖ పరిధిలోకి తీసుకురావడంతో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరానికి నాలుగు వైపులా డంప్ యార్డులు ఉండాలని.. చెత్తంతా బాలాజీనగర్కు పంపిస్తే అక్కడి ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుందన్నారు. అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని శ్రీధర్బాబును కోరారు. సమస్యల పరిష్కారంపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారని ఈటల రాజేందర్ తెలిపారు.

## నేటి భద్రాద్రి కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం

**సీతారామ కళ్యాణోత్సవ వేడుకలు**

**భద్రాచలం,ఏప్రిల్5(జై భీమ్ న్యూస్):**

ఈ నెల 6న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భద్రాద్రిలో శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం అయ్యింది. ఇక్కడ ఆదివారం జరిగే కళ్యాణోత్సవానికి ప్రముఖులు హాజరువుతన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం రాముల వారి ఆలయంలో వసంత పక్ష ప్రయుక్త శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం గరుడ ధ్వజ పట లేఖనం కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గరుడ ధ్వజ పటావిష్కరణ చేసారు. అనంతరం గరుడ ధ్వజాధివాసం కార్యక్రమాలు నిర్వహించారు. అత్యంత పవిత్రమైన వస్త్రంపై ధ్వజపటాన్ని లిఖిస్తారు. దానికి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీతాయారు అమ్మ కోవెలలో పూజలు చేసారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా రక్షగా ఉండాలని కోరుతూ గరుత్మంతుని పటాన్ని ధ్వజస్తంభంపై ఎగరేస్తారు.శుక్రవారం) అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, 5న ఎదుర్కోలు కార్యక్రమం జరుగునుంది. 6న నవమి రోజున తిరుకల్యాణం, పునర్వసు దీక్ష ప్రారంభం తదితర కార్యక్రమాలు జరుగుతాయి. అలాగే ఏప్రిల్ 7న మహాపట్టాభిషేకం, 12న చక్రతీర్థం, శ్రీపుష్పయాగంతో ఉత్సవ సమాప్తి కానుంది. శ్రీరామనవమి, మహాపట్టాభిషేక మహోత్సవాలకు గవర్నర్, సీఎంలను ఆహ్వానిస్తూ అధికారులు రాజ పత్రాలను అందించారు. కాగా శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇకపోతే ఏటా ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. సిఎం రేవంత్ రెడ్డి వస్తాడా లేక మంత్రులు తుమ్మల, పొంగులేటిలు సమర్పిస్తారా అన్నది సస్పష్టత రావాల్సి ఉంది. యావత్ భారతదేశంతో పాటు తెలుగురాష్ట్రల్లో నవమి వేడుకలు అంబరాన్ని తాకుతాయి. ప్రతి ఇల్లు, వీధి, వాడ, పట్టణం, నగరం... శ్రీరామ నామ స్మరణతో ప్రతిధ్వనిస్తాయి. తెలంగాణలో భద్రాచలం, ఆంధ్రప్రదేశ్లోని ఒంటిమిట్ట ఆలయాల్లో జరిగే శ్రీరాముని బ్రహ్మోత్సవాలకు అంతా సిద్ధం అయ్యింది. పవిత్ర గోదావరి నదితీరంలోని భద్రాద్రిలో వెలసిన శ్రీసీతారామస్వామి ఆలయం దేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా భాసిల్లుతోంది. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రాద్రి దేవస్థానంలో ధ్వజారోహణం నేత్రపర్వంగా సాగింది. పూర్ణిమ నాటి వరకు నిర్వహించే ఈ బ్రహ్మో త్సవాలకు సంకేతంగా అటు దేవతలకు, ఇటు మానవులకు తెలిపే విధంగా ఈ ధ్వజారోహణ జరుపుతారు. అలాగే అష్టదిక్పాలకులు, పంచలోక పాలకులు, దేవతలకు ఆహ్వానించే బేరిపూజ కార్యక్ర మాన్ని ఆచార్యులు వైభవంగా నిర్వహించారు. ఆదివారం స్వామి వారి జన్మదినం రోజైన శ్రీరామనవమి రోజు కల్యాణం నిర్వహించనున్నారు. రామయ్య కల్యాణం, మహాపట్టాభిషేకం కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా భక్తులు వీక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



# మార్కెట్ ట్రంప్‌ఫట్ దాదాపు రూ.10 లక్షల సంపద నష్టం

ట్రంప్ సుంకాలు అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధానికి దారి తీయవచ్చని, అమెరికాను ఆర్థిక మాంద్యంలోకి నెట్టవచ్చన్న భయాందోళనలతో ప్రపంచ దేశాల స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చవిచూశాయి. భారత ఈక్విటీ సూచీలూ ఇందుకు అతీతమేమీ కాదు. శు క్రవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 1,054.81 పాయింట్ల మేర క్షీణించి 75,240.55 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి సూచీ 930.67 పాయింట్ల (1.22 శాతం) నష్టంతో 75,364.69 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 345.65 పాయింట్లు (1.49 శాతం) కోల్పోయి 22,904.45 వద్దకు జారుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టీ, ఇన్ఫోసిస్ వంటి మార్కెట్ దిగ్గజాలతో పాటు ఐటీ, మెటల్, ఫార్మా రంగ షేర్లలో ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు పాల్పడటం సూచీల భారీ నష్టాలకు కారణమైంది. ఈక్విటీ మదుపరుల సంపదగా భావించే బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9.98 లక్షల కోట్లు తగ్గి రూ.403.34 లక్షల కోట్లకు (4.73 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. ఈ వారంలో సెన్సెక్స్ 2,050.23 పాయింట్లు (2.64 శాతం), నిఫ్టీ 614.8 పాయింట్లు (2.61 శాతం) కోల్పోయాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోయాయి. టాటా స్టీల్ 8.59 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టాటా మోటార్స్ 6.15 శాతం పతనమైంది. ఎల్ అండ్ టీ, అదానీ పోర్ట్స్ 4 శాతానికి పైగా.. ఇండస్ఇండ్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్ 3 శాతానికి పైగా తగ్గాయి. ప్రధాన కంపెనీలతో పోలిస్తే చిన్న, మధ్య స్థాయి షేర్లలో మధ్యాహ్నం నుంచి అమ్మకాలు పోటెత్తాయి. దాంతో బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 3.08 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 3.43 శాతం క్షీణించాయి. రంగాల వారీ సూచీలన్నీ నేలచూపు చూశాయి. అత్యధికంగా మెటల్ 6.34 శాతం నష్టపోగా.. క్యాపిటల్ గూడ్స్, ఆయిల్ అండ్ గ్యాస్, కమోడిటీస్, ఇండస్ట్రియల్స్, ఎనర్జీ, రియల్టీ, ఐటీ సూచీలు 3 శాతానికి పైగా తగ్గాయి. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 14 పైసలు క్షీణించి రూ.85.44 వద్ద ముగిసింది. ఈక్విటీ మార్కెట్లో నష్టాలు, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల పెట్టుబడుల తరలింపు మన కరెన్సీకి గండికొట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భారీగా తగ్గాయి. బ్రెంట్ రకం క్రూడాయిల్ పీపా ధర ఒకదశలో 6.62 శాతం తగ్గి 65.50 డాలర్లకు దిగివచ్చింది. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితి నేపథ్యంలో ఇంధన గిరాకీ తగ్గవచ్చన్న అంచనాలు ఇందుకు కారణమయ్యాయి. మన విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు 5 నెలల గరిష్ఠ స్థాయికి పెరిగాయి. మార్చి 28తో ముగిసిన వారం నాటికి ఫారెక్స్ నిల్వలు మరో 659.6 కోట్ల డాలర్ల మేర పెరిగి మొత్తం 66,539.6 కోట్ల డాలర్లకు చేరాయని ఆర్‌బీఐ వెల్లడించింది. నిల్వలు పెరుగుతుండటం వరుసగా ఇది నాలుగోవారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. వారి దేశంలోకి దిగుమతయ్యే ఔషధాలపైనా గతంలో ఎన్నడూ లేని విధంగా సుంకాలను త్వరలోనే విధిస్తామని తాజాగా ప్రకటించారు. ఈ నెల 2న సుంకాలు ప్రకటించిన సందర్భంలో ఔషధాలు, సెమీకండక్టర్లకు మినహాయింపునిచ్చిన పెద్దన్న.. ఆకస్మికంగా యూటర్న్ తీసుకోవడం ఈ రెండు ఇండస్ట్రీల వర్గాలను విస్మయానికి గురిచేసింది.



## చైనా స్టార్టప్‌ల తరహాలో ఆలోచించాలి



భారత స్టార్టప్ సంస్థలు ఆలోచనలు మారాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. చైనా తరహాలో డీప్ టెక్ స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలని సూచించారు. స్టార్టప్ మహాకుంబ్ కార్యక్రమంలో పియూష్ గోయల్ మాట్లాడుతూ.. దేశంలోని పలు స్టార్టప్ సంస్థలు ఫుడ్ డెలివరీ, బెట్టింగ్, ఫాంటసీ స్పోర్ట్స్ వంటి యాప్‌లపై ఎక్కువగా ఆలోచన చేస్తోన్నాయన్నారు. ఇలాంటి వాటి వల్ల దిగువ శ్రేణి కార్మికులు తయారై సంపన్నులు కాలు బయటపెట్టకుండా ఆహారం పొందగలుతున్నారన్నారు. మరోవైపు చైనా చైనా సంస్థలు ఎఐ, ఇవిలు, సెమీ కండక్టర్ల రంగాలను ఎంచుకుంటున్నాయన్నారు. భారత్‌లో 1000 డీప్ టెక్ స్టార్టప్‌లు మాత్రమే ఉండటం ఆందోళనకరమన్నారు. ఇక్కడి యువతరం రూ.25 లక్షలు, రూ.50 లక్షలకు తమ గొప్ప ఆలోచనలను విదేశీ కంపెనీలకు అమ్మేసుకుంటున్నారన్నారు. మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యలపై జెప్టో సిఇఒ అదిత్ పలిచా తీవ్రంగా స్పందించారు. విమర్శించడం తేలిక అంటూ వ్యాఖ్యానించారు. భారత స్టార్టప్‌లను తక్కువ చేయొద్దని, డీప్‌టెక్ సంస్థల వృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి సహాయం అందిస్తోందని తెలుపాలని ఇన్ఫోసిస్ మాజీ సిఎఫ్ఒ మోహన్‌దాస్ పారు ప్రశ్నించారు.

## నూతన ఎగ్జిమ్ నిబంధనలు ప్రకటించిన ఆర్‌బీఐ

వ్యాపార సౌలభ్యాన్ని ప్రోత్సహించే చర్య ల్లో భాగంగా విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా)-1999 పరిధిలో ఎగుమతి, దిగుమతి లావాదేవీలకు సంబంధించి సవరించిన ముసాయిదా నిబంధనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రతిపాదించింది. ఈ సవరించిన ముసాయిదా నిబంధనల ప్రకారం ఎగుమతిదారుకు గడువు తేదీ ముగిసిన రెండేళ్ల తర్వాత కూడా బకాయి సొమ్ము అందకపోయినా, అలా తాను అందుకోవాల్సిన సంచిత బకాయి రూ.25 కోట్లు దాటినా సంబంధిత ఎగుమతిదారుడు అడ్వాన్స్‌గా పూర్తి సొమ్ము చెల్లింపు లేదా వెనక్కి తీసుకోవడానికి వీలు లేని లెటర్ ఆఫ్ క్రెడిట్ హామీ పొందిన తర్వాత మాత్రమే మరిన్ని ఎగుమతులను ఆమోదించవచ్చు. అలాగే బంగారం, వెండి దిగుమతుల విషయంలో అధీకృత డీలర్ అడ్వాన్స్ చెల్లింపులు చేయడానికి ఇక ఏ మాత్రం అనుమతించరు. మరింతగా వ్యాపార సౌలభ్యం కల్పించడం లక్ష్యంగానే ఈ ముసాయిదా నిబంధనలు విడుదల చేసినట్టు ఆర్‌బీఐ తెలిపింది.







## గోల్డెన్ రూ. 56 వేలకు దిగిరానుందా.?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్స్ బాదుడుతో అటు స్టాక్ మార్కెట్లు.. ఇటు ఎల్లో మెటల్స్.. మరోవైపు క్రూడ్ ఆయిల్ లాంటివి అన్ని కూడా అతలాకుతలం అవుతున్నాయి. యూఎస్ స్టాక్ మార్కెట్లతో పాటు మన దేశీయ మార్కెట్లు కూడా భారీ స్థాయిలో పతనం కాగా.. ఇప్పుడు బంగారం వంతు వచ్చింది. ఒక్క రోజులోనే 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1750 మేరకు తగ్గింది. అటు 22 క్యారెట్ల బంగారం కూడా రూ. 1610 మేరకు తగ్గుదల కనిపిస్తోంది. అలాగే బిజినెస్ ఎనలిస్టులు రాబోయే రోజుల్లో 40 శాతం మేరకు తగ్గి.. బంగారం ధరలు రూ. 56 వేలకు దిగే ఛాన్స్ ఉందని అంటున్నారు. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 83,990గా ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 91,630గా ఉంది. ఇక బంగాలురు, చెన్నై, ముంబై, కేరళలో కూడా ఇదే ధర కొనసాగుతోంది. ఇక ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 84,140గా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 91,780గా కొనసాగుతోంది. వెండి ధరలు కూడా బంగారం బాటలో పయణిస్తున్నాయి. వరుసగా మూడు రోజుల్లో సుమారు రూ. 6100 మేరకు తగ్గింది వెండి ధర. లక్షల్లో కొనసాగిన వెండి ధరలు ఇప్పుడు రూ. 98,900కి చేరింది. హైదరాబాద్‌లో ప్రస్తుతం కేజీ వెండి ధర రూ. 1,07,900గా ఉంది. కేరళ, చెన్నైలోనూ ఇదే ధర కొనసాగుతోంది. ఇక ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరులో కేజీ వెండి ధర రూ. 98,900గా నమోదైంది.

# ఆర్బీఐ మూడు సార్లు వడ్డీ రేట్లను తగ్గిస్తుందా?

ఫిబ్రవరిలో విడుదలైన కేంద్ర బ్యాంకు అంచనా ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6.7% వృద్ధి చెందుతుందని అంచనా. ఈ సంవత్సరం ద్రవ్యోల్బణం సగటున 4.2% ఉంటుందని అంచనా. దీని వలన ఆర్‌బిఐ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాల కారణంగా భారతదేశ ఆర్థిక వృద్ధి అవకాశాలు తగ్గవచ్చని సిటీ బ్యాంక్ ఆర్థికవేత్తలు అంటున్నారు. దీనిని ఎదుర్కోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ సంవత్సరం వడ్డీ రేట్లను మూడుసార్లు తగ్గించడం ద్వారా 75 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చు. దీనితో పాటు, ఈ సంవత్సరానికి వడ్డీ రేట్లలో మొత్తం 100 బేసిస్ పాయింట్ల తగ్గింపును సిటీ అంచనా వేసింది. సిటీ ఈ అంచనా జేపీ మోర్గాన్, నోమురా అంచనాలకు అనుగుణంగా ఉంది. అమెరికా విధించిన 27% సుంకం 2025-26లో భారతదేశ జిడిపి వృద్ధిని దాదాపు 40 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని సిటీకి చీఫ్ ఇండియా ఎకనామిస్ట్ సమిరాన్ చక్రవర్తి ఒక నివేదికలో అంచనా వేశారు. దీనితో పాటు, ఈ సంవత్సరం ఆర్‌బిఐ వడ్డీ రేట్లను మొత్తం 100 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని అంచనా వేశారు. ఫిబ్రవరిలో రిజర్వ్ బ్యాంక్ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ విధంగా ఇప్పుడు 75 బేసిస్ పాయింట్ల కోత అంచనా. ఈ సుంకాల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళితే, అది భారతదేశ ఎగుమతులపై పెద్ద ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందని చక్రవర్తి అంటున్నారు. దీనితో పాటు సుంకాల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తలెత్తే అనిశ్చితి ప్రైవేట్ పెట్టుబడుల ఉద్దేశాలను బలహీనపరుస్తోందని ఆయన అన్నారు. ఫిబ్రవరిలో విడుదలైన కేంద్ర బ్యాంకు అంచనా ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6.7% వృద్ధి చెందుతుందని అంచనా. ఈ సంవత్సరం ద్రవ్యోల్బణం సగటున 4.2% ఉంటుందని అంచనా. దీని వలన ఆర్‌బిఐ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. ఆర్‌బిఐ రేటు నిర్ణయ కమిటీ వచ్చే వారం సమావేశమవుతుంది. నిర్ణయం ఏప్రిల్ 9న ప్రకటించనుంది. అదే సమయంలో రాయిటర్స్ ఆర్థికవేత్తలపై నిర్వహించిన సర్వేలో రిజర్వ్ బ్యాంక్ ఏప్రిల్ 9న జరిగే సమావేశంలో వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని వెల్లడించింది.



# తిలక్ రిటైర్డ్ అవుట్‌పై అసలు విషయం

### బయటపెట్టిన హెడ్ కోచ్ జయవర్దనే





తిలక్ వర్మను రిటైర్డ్ అవుట్ చేయడంపై తీవ్ర వివాదం నెలకొంది. ముంబై ఇండియన్స్ కోచ్ మహేల జయవర్ధనే ఈ నిర్ణయం తనదని, పాండ్యాకు సంబంధం లేదని స్పష్టం చేశాడు. తిలక్ చివరి ఓవర్లలో పరుగులు చేయడంలో ఇబ్బంది పడటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించాడు. ఈ నిర్ణయంపై క్రికెట్ అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తిలక్ వర్మ రిటైర్డ్ అవుట్ తీవ్ర వివాదాస్పదమైంది. తిలక్‌ను అలా వెనక్కి పంపడంపై ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా విమర్శలు ఎదుర్కొంటున్నాడు. 7 బంతుల్లో 24 పరుగులు అవసరమైన సమయంలో సాంట్నర్ కోసం తిలక్ వర్మను రిటైర్డ్ అవుట్ చేయడంతో క్రికెట్ అభిమానులు ఆగ్రహంగా ఉన్నారు. అయితే.. ఈ విషయంలో ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేల జయవర్ధనే తాజాగా స్పందించాడు. ఈ విషయంలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా తప్పేమీ లేదని, తిలక్ వర్మను రిటైర్డ్ అవుట్‌గా బయటికి రావాల్సిందిగా నేను కోరానంటూ వెల్లడించాడు. అది తాను తీసుకున్న నిర్ణయమని, ఈ నిర్ణయంతో పాండ్యాకు ఎలాంటి సంబంధం లేదంటూ క్లారిటీ ఇచ్చాడు. నిజానికి తిలక్ వర్మ మిడిల్ ఓవర్స్‌లో చాలా బాగా బ్యాటింగ్ చేశాడని, సూర్యకుమార్ యాదవ్‌తో కలిసి మంచి పార్ట్నర్‌షిప్ నెలకొల్పాడని, కానీ, చివర్లో గేర్ మార్చి వేగంగా ఆడతాడని చాలా సేపు ఎదురు చేశామని, అందుకోసం తిలక్ కూడా చాలా ప్రయత్నించినా.. అతనికి షాట్లు కనెక్ట్ అవ్వలేదని జయవర్దనే పేర్కొన్నాడు. ఎంత ప్రయత్నించినా.. షాట్లు కనెక్ట్ కాకపోవడంతో, ఒక ఒక్క బ్యాటర్ ఫ్రెష్ మైండ్‌తో క్రీజ్‌లో ఉంటే బాగుంటుందని భావించి, తిలక్‌ను వెనక్కి పిలిచి సాంట్నర్‌ను బ్యాటింగ్‌కు పంపినట్లు హెడ్ కోచ్ వెల్లడించాడు. 19వ ఓవర్ ఐదో బంతి తర్వాత తిలక్ వర్మ రిటైర్డ్ అవుట్‌గా బయటికి రావడంతో అంతా షాక్ అయ్యారు. అతని స్థానంలో సాంట్నర్ బ్యాటింగ్‌కి ఎందుకు వస్తున్నాడో ఎవరికీ అర్థం కాలేదు. అప్పటికీ ముంబై విజయానికి 7 బంతుల్లో 24 పరుగులు కావాలి. అది అసాధ్యం కాకపోయినా.. అంత ఈజీ అయితే కాదు. కానీ, నాన్‌స్ట్రైకింగ్‌లో కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఉండటంతో అతను బిగ్ హిట్స్ కొడతాడంటూ ముంబై అభిమానుల్లో కాస్త ఆశ ఉంది. అయితే.. తిలక్ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన సాంట్నర్ 19వ ఓవర్ చివరి బంతికి రెండు పరుగులు తీసి.. చివరి ఓవర్‌లో పాండ్యాకు బ్యాటింగ్ ఇచ్చాడు. 6 బంతుల్లో 22 పరుగులు అవసరమైన క్రమంలో లక్నో బౌలర్ అవేశ్ ఖాన్ వేసిన చివరి ఓవర్ తొలి బంతికే పాండ్యా సిక్స్ కొట్టడంతో ముంబై విజయంపై ఆశలు చిగురించాయి.

## ముంబైతో మ్యాచ్.. రిషబ్ పంత్ కు జరిమానా..



లక్నో సూపర్ గెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు బిగ్ షాక్ తగిలింది.అతనికి ఐపిఎల్ యాజమాన్యం జరిమానా విధించింది. శుక్రవారం రాత్రి ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా పంత్ కు ఫైన్ వేసినట్లు బిసిసిఐ వెల్లడించిది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఆర్టికల్ 2.22 ఉల్లంఘించినందుకు.. లక్నో కెప్టెన్ రిషబ్ పంత్‌కురూ.12 లక్షల జరిమానా విధించారు. అలాగే, లక్నో బౌలర్ దిగ్వేశ్ రాతీకి రెండో సారి ఫైన్ పడింది. దీంతో దిగ్వేశ్.. తన మ్యాచ్ ఫీజులో 50 శాతం ఫైన్ కట్టాల్సి వచ్చింది. దాంతోపాటు ఓ డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. అంతకుముందు పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ అతనికి ఫైన్ తోపాటు ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. దీంతో దిగ్వేశ్ ఖాతాలో డీమెరిట్ పాయింట్ల సంఖ్య రెండుకు చేరుకున్నది. కాగా, రాత్రి ముంబై జట్టుతో జరిగిన మ్యాచ్ లో లక్నో జట్టు 12 రన్స్ తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో జట్టు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన ముంబై 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 191 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది.

## ముంబై పై లక్నో విజయం



ఐపిఎల్‌లో భాగంగా శుక్రవారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ 12 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో లక్నో చిరస్మరణీయ విజయాన్ని సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఓపెనర్లు మిచెల్ మార్ష్, ఐడెన్ మార్‌క్రమ్ జట్టుకు శుభారంభం అందించారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన మార్ష్ 31 బంతుల్లోనే 9 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 60 పరుగులు చేశాడు. మార్‌క్రమ్ 4 సిక్స్‌లు, రెండు ఫోర్లతో 53 పరుగులు సాధించాడు. ఆయూష్ బడోని (30), డేవిడ్ మిల్లర్ (27) పరుగులు చేశారు. ముంబై బౌలర్లలో హార్దిక్ ఐదు వికెట్లను పడగొట్టాడు. తర్వాత లక్షఛేదనకు దిగిన ముంబై ఇండియన్స్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 191 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. సూర్యకుమార్ యాదవ్ (67), నమన్ ధీర్ (46) రాణించిన ఫలితం లేకుండా పోయింది.

## రాయల్స్ కెప్టెన్సీ చేపట్టనున్న హార్డ్ హిట్టర్!



ఐపీఎల్ 2025లో చండీగఢ్ వేదికగా పంజాబ్ కింగ్స్ మరియు రాజస్థాన్ రాయల్స్ మధ్య కీలకమైన పోరు జరగనుంది. శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ రెండు విజయాలతో జోష్ మీద ఉండగా, జట్టు మార్చకుండా అదే బలంతో బరిలోకి దిగుతుంది. సంజు శాంసన్ గాయం నుండి కోలుకుని తిరిగి కెప్టెన్సీ చేపట్టనున్నాడు. ఫాంటసీ ఆటగాళ్లలో శ్రేయస్, అర్షదీప్, హసరంగ టాప్ పిక్స్‌గా ఉండగా, నేహల్ వధేరా, ప్రియాంశ్ లాంటి డిఫరెన్షియల్స్‌కు అవకాశం ఉంది. ఐపీఎల్ 2025లో నేడు, మహారాజా యదవీంద్ర ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, చండీగఢ్ వేదికగా శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ మరియు సంజు శాంసన్ నాయకత్వంలోని రాజస్థాన్ రాయల్స్ మధ్య హెూరాహెూరీ పోరుకు రంగం సిద్ధమైంది. పాయింట్స్ టేబుల్‌లో టాప్‌లో ఉన్న పంజాబ్, ఇప్పటికే రెండు విజయాలతో మంచి ఊపుమీద ఉంది. కాగా, రాజస్థాన్ మూడు మ్యాచ్‌ల్లో కేవలం ఒకటి మాత్రమే గెలిచి తొమ్మిదో స్థానంలో ఉంది. తన వేలి గాయం కారణంగా ఈ మ్యాచ్‌ల్లో జట్టును నడిపించని సంజు శాంసన్, ఇప్పుడు తిరిగి నాయకత్వ బాధ్యతలు చేపట్టనున్నాడు. రియన్ పరాగ్ గత మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గా వ్యవహరించగా, ఇప్పుడు తిరిగి శాంసన్ లీడ్ చేస్తాడు. పంజాబ్ కింగ్స్ తమ గత విజయాల దృష్ట్యా జట్టులో ఎలాంటి మార్పులు చేయనట్టు కనిపిస్తోంది. పంజాబ్ కింగ్స్ మరియు రాజస్థాన్ రాయల్స్ మధ్య ఐపీఎల్ 2025  18వ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ చండీగఢ్‌లోని మహారాజా యదవీంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, ముల్లాన్పూర్‌లో జరుగుతుంది. పంజాబ్ కింగ్స్ తమ గత మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## తెలుగు కుర్రాడికి ఘోర అవమానం..!

ముంబై ఇండియన్స్ టీమ్‌లో ఉన్న యంగ్ టాలెంటెడ్ ప్లేయర్ తిలక్ వర్మకు ఘోర అవమానం జరిగింది. ఐపీఎల్ 2025లో భాగంగా శుక్రవారం ముంబై ఇండియన్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ముంబై బ్యాటింగ్ ఆఖరి ఓవర్‌కి ముందు సీన్స్ చూసి అందరూ షాక్ అయ్యారు. తిలక్ వర్మ సడెన్‌గా గ్రౌండ్ వీడి వెళ్లిపోవడంతో స్టేడియంలో ఉన్న వాళ్లందరికీ ఏం జరుగుతుందో కూడా అర్థం కాలేదు. అసలేం జరిగిందంటే.. లక్నోపై టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్‌కి వచ్చిన లక్నో 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఆ తర్వాత ఛేజింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్ ఆరంభంలోనే వికెట్లు కోల్పోయింది. ఇంపాక్ట్ ప్లేయర్‌గా మూడో స్థానంలో రావాల్సిన తిలక్ వర్మను ముంబై ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు పంపించింది. సూర్యకుమార్ యాదవ్‌తో కలిసి తిలక్ వర్మ మరో వికెట్ పడకుండా స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లాడు. స్కై భారీ షాట్లతో వేగంగా ఇన్నింగ్స్ ఆడుతుంటే, తిలక్ వర్మ సూర్యకి స్ట్రయికింగ్ ఇస్తూ నెమ్మదిగా ఆడాడు. అయితే, 17వ ఓవర్‌లో సూర్యకుమార్ యాదవ్ అవుటైనా.. కూడా తిలక్ గేరు మార్చలేదు. ముంబై ఇన్నింగ్స్ 19వ ఓవర్ ఐదో బంతికి సింగిల్ తీసిన హార్దిక్ పాండ్యా సింగిల్ తీశాడు. ఆఖరి బంతికి తిలక్ స్ట్రయికింగ్‌లోకి వచ్చిన తిలక్ ఆ బాల్‌ను ఎదుర్కొకుండా రిటైర్డ్ అవుట్‌గా వెళ్లిపోయాడు. అంటే అవుట్ కాకుండానే క్రీజ్ వదిలిపెట్టి, తర్వాత బ్యాటర్‌కు అవకాశం ఇవ్వడం. ఇంకా కొట్టాల్సిన స్కోర్ చాలా ఉంది.. తిలక్ కొట్టలేడని భావించి అతన్ని పంపి సాంట్నర్‌ను బ్యాటింగ్‌కు పిలిపించారన్న మాట. ఏడు బంతుల్లో 24 పరుగులు చేయాల్సిన సమయంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన తిలక్ వర్మను బయటకు పంపించడం ఏంటో ఎవరికీ అర్థం కాలేదు. ఈ మ్యాచ్‌లో 23 బంతులు ఆడిన తిలక్ వర్మ 2 ఫోర్లతో 25 పరుగులు చేశాడు. తిలక్ వర్మ ఉండుంటే ఆఖరి బంతికి బౌండరీ బాదేవాడేమో? లేక ఆఖరి ఓవర్‌లో సిక్సర్లు కొట్టేవాడేమో? కదా అని టీమిండియా మాజీలు అంటున్నారు. తిలక్ స్థానంలో వచ్చిన శాన్ట్నర్ ఆఖరి బంతికి రెండు పరుగులు మాత్రమే తీశాడు. చివరి ఓవర్‌లో స్ట్రయిక్ ఎండ్‌లో ఉన్న హార్దిక్ పాండ్యా ఒక సిక్సర్‌తో కలిపి కేవలం 9 పరుగులు మాత్రమే చేశాడు. దాంతో ముంబై 12 పరుగుల తేడాతో ఓటమిపాలయింది. మ్యాచ్ అనంతరం తిలక్ వర్మ రిటైర్డ్ అవుట్ గురించి ప్రశ్నించగా.. అతను షాట్స్ కొట్టేందుకు ఇబ్బంది పడుతున్నాడు. అందుకే రిటైర్డ్ అవుట్‌గా పంపించాము. ఆ సమయంలో ముంబైకి షాట్స్ కావాలని హార్దిక్ సమాధానం ఇచ్చాడు. అది టీమ్ నిర్ణయంగా హార్దిక్ చెప్పినప్పటికీ.. ముందుగా ఆ ఆలోచన ఎవరికి వచ్చిందో వెల్లడించలేదు. అయితే.. ఒక యంగ్ ప్లేయర్‌ను ఇలా వెనక్కి పంపితే అతని కాన్ఫిడెన్స్ ఎంతలా దెబ్బతింటుందో అనే విషయం కనీసం ఆలోచించలేదా అని క్రికెట్ అభిమానులు మండిపడుతున్నారు. ఈ నిర్ణయం తర్వాత తిలక్ కూడా చాలా బాధ, కోపంలో కనిపించాడు.



## టీమిండియాతో టెస్టు సిరీస్‌కు ఓలీ స్టోన్ దూరం



టీమిండియాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ క్రికెట్ జట్టును గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే స్టార్ పేసర్ మార్క్ వుడ్ సేవలను కోల్పోయిన ఇంగ్లండ్.. తాజాగా మరో ఫాస్ట్ బౌలర్ ఈ జాబితాలో చేరాడు. ఓలీ స్టోన్ గాయం కారణంగా భారత్‌తో సిరీస్‌కు దూరమయ్యాడు. ఈ విషయాన్ని ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఇసిబి) ధృవీకరించింది. స్టోన్ ఇంగ్లండ్ తరపున ఇప్పటివరకు ఐదు టెస్టులు ఆడాడు. గత వేసవిలో ఇంగ్లండ్ జట్టులో రెగ్యూలర్‌గా స్టోన్ ఉన్నాడు. అయితే గత నెలలో అతడి కుడి మోకాలికి గాయమైంది. దీంతో రాబోయే 14 వారాల పాటు ఆటకు దూరంగా ఉండనున్నాడు. ఈ ఏడాది ఆగస్టు నాటికి స్టోన్ కోలుకుంటాడని ఇసిబి పేర్కొంది. కానీ భారత్-ఇంగ్లండ్ మధ్య సిరీస్ ఆగస్టు 4తో ముగియనుంది. మరోవైపు కెప్టెన్ బెన్ స్టోక్స్ ఫిట్‌నెస్ కూడా ఇంగ్లండ్ జట్టు మెనెజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. అతడు ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదు. ఈ స్టార్ ఆల్ రౌండర్ వచ్చే నెలలో కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఉండాల్సి ఉంది. కానీ తొలి రౌండ్ మ్యాచ్‌లకు స్టోక్స్ దూరం కానున్నాడని దర్హామ్ ప్రధాన కోచ్ ర్యాన్ కాంప్‌బెల్ వెల్లడించాడు.

## సింగపూర్‌లో భారత సంతతి మహిళకు 'సాంస్కృతిక వారసత్వ అవార్డు'

సింగపూర్‌కు చెందిన భారత సంతతికి చెందిన కళాకారిణి విజయలక్ష్మి మోహన్, సింగపూర్ సమాజానికి, యువతరానికి తమ సాంస్కృతిక వారసత్వం, నైపుణ్యాలు, సంప్రదాయాలను ప్రోత్సహించి, అందించినందుకు గాను 'సాంస్కృతిక వారసత్వ అవార్డు'ను అందుకున్నారు. ఆమె సహా మొత్తం ఐదుగురికి ఈ అవార్డు దక్కింది. సింగపూర్ సంస్కృతి, సమాజం, యువ శాఖ మంత్రి ఎడ్విన్ టోంగ్ శుక్రవారం నేషనల్ గ్యాలరీ సింగపూర్‌లో అవార్డును ప్రదానం చేశారు. 66 ఏళ్ల విజయలక్ష్మి మోహన్ తిరుచ్చికి చెందిన 5000 ఏళ్ల నాటి ముగ్గు(రంగోలి)ను సుష్ఠ, రేఖాగణిత(సిమ్మెట్రికల్ అండ్ జామెట్రికల్) షేపులో వేసి మెప్పించి అవార్డును అందుకున్నారు. తమిళనాడు తిరుచ్చిలో పుట్టిపెరిగిన ఆమె తన తల్లి నుంచి ప్రతి రోజు ఉదయం వాకిట్లో ముగ్గులు వేయడం నేర్చుకుంది. తమిళనాడులో తెల్ల సున్నపు పొడితో ముగ్గు(కోలం) వేస్తుంటామని ఆమె తెలిపారు. ఆ ముగ్గులు కూడా ఓ పద్ధతి ప్రకారం రేఖాగణితం రీతిలో వేస్తుంటామని ఆమె అన్నట్లు 'ద స్ట్రెయిట్స్ టైమ్స్' పేర్కొంది. విజయలక్ష్మి మోహన్ 1992లో సింగపూర్ వెళ్లారు. తర్వాత 2005లో అక్కడి పౌరసత్వం పొందారు. ఆమె ప్రతి రోజు ఉదయం 6.30 గంటలకు తన ఇంటి వాకిట బియ్యపు పొడితో ముగ్గులు(రంగోలి) వేస్తుంటారు. ఆమెకు అవార్డు కింద 5000 సింగపూర్ డాలర్ల బహుమానం, దాంతోపాటు 20000 సింగపూర్ డాలర్లు ప్రాజెక్ట్ గ్రాంట్‌గా పొందేందుకు అర్హత పొందారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

## వార్ 2 వెనక్కు తగ్గదు



నిన్న కూలీ విడుదల తేదీని ఆగస్ట్ 14 అని ప్రకటించాక ట్రేడ్ వర్గాలతో పాటు అభిమానుల్లోనూ ఈ వార్త హాట్ టాపిక్ గా మారిపోయింది. చాలా కాలంగా బాక్సాఫీస్ చూడని అతి పెద్ద ఫైట్ ని చూడబోతున్నామని బాలీవుడ్ మీడియా క్యాప్షన్లు పెట్టేసి మరీ కథనాలు రాస్తోంది. ఈ నేపథ్యంలో వార్ 2 నిజంగా అదే డేట్ కి వస్తుందా రాదానే అనుమానాలు లేకపోలేదు. కొద్దిరోజుల క్రితం యష్ రాజ్ ఫిలింస్ అలాంటి వాయిదాలేమి లేవని నిర్ధారించగా తాజాగా ఒక ప్రైవేట్ ఈవెంట్ లో పాల్గొన్న హృతిక్ రోషన్ ఖచ్చితంగా తమ సినిమా ఆగస్ట్ 14నే వస్తుందని పబ్లిక్ స్టేజి మీద కన్ఫర్మేషన్ ఇవ్వడంతో కాసిన్ని డౌట్లు కూడా తీరిపోయాయి.ఇక బిగ్గెస్ట్ క్లాష్ కోసం ఎదురు చూడటమే మిగిలింది. ఇదొక్కటే కాదు హృతిక్ రోషన్ తన కో స్టార్ జూనియర్ ఎన్టీఆర్ గురించి గొప్పగా పొగిడాడు. సహనటుల్లో అతనితో పని చేయడం అద్భుతంగా అనిపించిందని, తమ కాంబోలో బ్యాలన్స్ ఉన్న సాంగ్ షూట్ కోసం ఎదురు చూస్తున్నానని చెప్పి మరో అప్డేట్ ఖరారు చేశాడు. తారక్ ని సంబోధించిన తీరు చూసి ఫ్యాన్స్ మురిసిపోతున్నారు. హృతిక్ కు ఆ మధ్య అనారోగ్యం కలగకపోయి ఉంటే ఈపాటికి గుమ్మడికాయ కొట్టేసేవాళ్ళు. తన వల్లే చిన్న బ్రేక్ పడింది. ఇది పూర్తి చేసుకుని ప్రశాంత్ నీల్ ప్యాన్ ఇండియా సెట్లో అడుగు పెట్టేందుకు జూనియర్ రెడీ అవుతున్నాడు. ఇదంతా బాగానే ఉంది కానీ ఇండిపెండెన్స్ డేకి థియేటర్ల సర్దుబాటు రెండు సినిమాలకు పెద్ద సవాల్ కాబోతున్నాయి. డిస్ట్రిబ్యూషన్ పరంగా రెండు సంస్థలకు పెద్ద నెట్ వర్క్ ఉండటంతో స్క్రీన్ల విషయంలో పంతాలు పట్టింపులు రాకుండా పోవు. ఇంకో విశేషం రెండు సినిమాలూ మల్టీ స్టారర్ కావడం, వందల కోట్ల బడ్జెట్ తో రూపొందటం.

## బయటివారే బాలీవుడ్‌ను బతికిస్తారు



విజయ్ దేవరకొండ కెరీర్ ప్రస్తుతం ఎంత ఇబ్బందికరంగా ఉందో తెలిసిందే. లైగర్, ఫ్యామిలీ స్టార్ లాంటి భారీ డిజాస్టర్లతో అతను బాగా డౌన్ అయిపోయాడు. ఐతే ఆ స్థితిలో ఉన్నవాడు బాలీవుడ్ డౌన్ ఫాల్ మీద తాజాగా చేసిన కామెంట్లు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. బాలీవుడ్ మళ్లీ పుంజుకుంటుందని.. ఆ ఇండస్ట్రీని వేరే ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లు పైకి తీసుకొస్తారని అతను కామెంట్ చేయడం విశేషం. దక్షిణాది సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతున్న తీరు గురించి మాట్లాడుతూ.. బాలీవుడ్ కూడా మళ్లీ పుంజుకుంటుందని అతను వ్యాఖ్యానించాడు. “దక్షిణాది సినీ పరిశ్రమ ఇప్పుడు గొప్పగా రాణిస్తోంది. దేశ విదేశాల్లో సౌత్ సినిమా ఆదరణ పొందుతోంది. ప్రేక్షకులు మా సినిమాలను చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఒకానొక సమయంలో ఇక్కడి సినిమాలకు సరైన గుర్తింపు ఉండేది కాదు. ఇది ఒక సర్కిల్ లాంటిది. రానున్న ఐదు పదేళ్లలో పరిస్థితులు మారొచ్చు. బాలీవుడ్లో ఇప్పుడు ఒక లోటు ఏర్పడింది. ఆ లోటును భర్తీ చేసేందుకు కొత్త దర్శకులు పుట్టుకొస్తారు. హిందీ పరిశ్రమ గ్రేట్ డైరెక్టర్లను అందిస్తుందని నమ్ముతున్నా. కానీ వాళ్లు ముంబయికి సంబంధం లేకుండా బయటి వారే అయ్యుంటారని అనిపిస్తోంది” అని విజయ్ తెలిపాడు. ‘బాహుబలి’తో రాజమౌళి ఇండియన్ సినిమాను మలుపు తిప్పిన తీరు గురించి విజయ్ స్పందిస్తూ.. సౌత్ నుంచి అలాంటి సినిమా ఒకటి వస్తుందని బాలీవుడ్ అస్సలు ఊహించి ఉండదని అన్నాడు.

## ఇడ్లీ కొట్టు మీద అంత నమ్మకమా ధనుష్

ఏప్రిల్ లో విడుదల కావాల్సిన ధనుష్ ఇడ్లి కడై (ఇడ్లి కొట్టు) ఏకంగా అక్టోబర్ కు వెళ్ళిపోయింది. ఆ నెల ఒకటో తేదీన తమిళ తెలుగుతో పాటు ఇతర భాషల్లో విడుదల చేయబోతున్నట్టు ప్రకటించారు. ఇది ధనుష్ స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న ఎమోషనల్ డ్రామా. ఇటీవలే జాబిలమ్మ నీకు అంత కోపమా రూపంలో ఫ్లాప్ చవి చూసినప్పటికీ ఇడ్లి కొట్టు మీద బోలెడు నమ్మకం పెట్టుకున్నాడు. ఇందులో నిత్య మీనన్ హీరోయిన్ గా నటించగా అరుణ్ విజయ్, షాలిని పాండే, ప్రకాష్ రాజ్ లాంటి ఆసక్తికరమైన క్యాస్టింగ్ అంచనాలు పెంచుతోంది. అయితే డేట్ బాగానే ఉంది కాని పోటీ పరంగా ధనుష్ పెద్ద రిస్కుకు రెడీ అవుతున్నాడు.ఎందుకంటే అక్టోబర్ 2 కాంతార చాప్టర్ వన్ వస్తుంది. ఇందులో ఎలాంటి మార్పు ఉండదని ఇటీవలే హొంబాలే ఫిలిమ్స్ ప్రకటించింది. సో దాంతో క్లాష్ అంటే ఆషామాషీ కాదు. ఇక్కడితో అయిపోలేదు. వీటికి వారం ముందు సెప్టెంబర్ 25 బాలకృష్ణ అఖండ 2 తాండవం వస్తుంది. ఇన్ సైడ్ టాక్ అయితే మాములుగా లేదు. బోయపాటి శీను పూనకాలు తెప్పించడం ఖాయమంటున్నారు. సాయి ధరమ్ తేజ్ సంబరాల ఏటిగట్టు కూడా అదే రోజు రానుంది. ఒకవేళ ఏదైనా ఒకటి వాయిదా పడే పక్షంలో ప్రభాస్ ది రాజా సాబ్ వచ్చే అవకాశాన్ని కొట్టి పారేయలేం. కాకపోతే ఇంకా పాటల షూటింగ్ బాలన్స్ ఉండటంతో డేట్ ప్రకటించలేదు. ఇవి కాకుండా జూన్ లేదా జూలై కనక విశ్వంభర మిస్ చేసుకుంటే అది కూడా దసరా పండగనే లక్ష్యంగా పెట్టుకుంటోంది.



## ప్రియాంకా చోప్రాకు అంత సీన్ ఉందా

అసలు బాలీవుడ్ లోనే కనిపించడం మానేసిన సీనియర్ హీరోయిన్ ప్రియాంకా చోప్రా హఠాత్తుగా టాలీవుడ్ క్రేజీ అవకాశాలు పట్టేస్తుండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. ముందు మహేష్ బాబు - రాజమౌళి ప్యాన్ వరల్డ్ మూవీలో ఛాన్స్ దొరికింది. అందులో తను హీరోయినా లేక ప్రాధాన్యం ఉన్న పాత్ర చేస్తోందా లాంటి క్లారిటీ ఇప్పటిదాకా లేదు. లీక్స్ అయితే మహేష్ జోడి కాదనే అంటున్నాయి కానీ అది ఎంతవరకు నిజమనేది రాజమౌళి చెబితే తప్ప బయటికి రాదు. కేరళ, హైదరాబాద్ షెడ్యూల్స్ లో పాల్గొన్న ప్రియాంకా చోప్రా తనకు సంబంధించిన కీలక ఎపిసోడ్స్ ని పూర్తి చేసుకుంది. ప్రస్తుతం చిన్న బ్రేక్ ఇచ్చారట.ఇదిలా ఉండగా అల్లు అర్జున్ - అట్లీ కాంబోలో తెరకెక్కబోయే భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ కోసం ఇటీవలే ప్రియాంకా చోప్రాని సంప్రదించారనే వార్త హాట్ టాపిక్ గా మారింది. ఇందులో కూడా బన్నీతో ఆడిపాడేందుకా లేక ఇంకేదైనా క్యారెక్టర్ గురించి అడిగారా అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతానికి అయితే ఇది గాసిప్ స్టేజిలోనే ఉంది కాబట్టి నిర్ధారణగా చెప్పలేం. అయినా సరే ఎప్పుడో ఫామ్ తగ్గిపోయిన ఈ క్రేజీ భామకు ఇలా దర్శకులు క్యూ కట్టడం ఆశ్చర్యమే. టాలీవుడ్ కు సంబంధించిన తను ఇప్పటిదాకా జంటగా నటించింది ఒక్క రామ్ చరణ్ తోనే. జంజీర్ (తెలుగు వర్షన్ తుఫాన్) ఎంత దారుణంగా పోయిందో తెలిసిందే. వీటి సంగతి పక్కనపెడితే ప్రియాంకా చోప్రా ఇంటర్నేషనల్ మార్కెట్ లో మంచి గుర్తింపు ఉంది. హాలీవుడ్ మూవీస్ తో పాటు సిటాడెల్ వెబ్ వెరీస్ తనకు చాలా పేరు తెచ్చిపెట్టింది. నిక్ జోనాస్ ను పెళ్లి చేసుకున్నాక కొంత కాలం పరిశ్రమకు దూరంగా ఉన్న ప్రియాంకా చోప్రా ప్రస్తుతం ముంబైలోనే ఉంటోంది.

## ‘జాక్’కు అడ్డం పడుతున్న ఆ డిజాస్టర్



ఒక సినిమా భారీ నష్టాలు మిగిలిస్తే.. ఆ చిత్రలో భాగమైన వాళ్లు చేసే తర్వాతి చిత్రం మీద దాని ఎఫెక్ట్ పడడం మామూలే. ముఖ్యంగా నిర్మాతలను ముందు చిత్రాల నష్టాలు వెంటాడుతూనే ఉంటాయి. టాలీవుడ్ సీనియర్ నిర్మాతల్లో ఒకరైన బీవీఎస్ఎన్ ప్రసాద్‌కు గత కొన్నేళ్లలో పెద్ద షాక్ అంటే.. ‘గాండీవధారి అర్జున’నే. వరుణ్ తేజ్ హీరోగా పూర్తిగా ఫారిన్ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమాను పెద్ద బడ్జెట్లో నిర్మించారు ప్రసాద్. కానీ ఆ చిత్రం పెద్ద డిజాస్టర్ అయింది. పెట్టుబడి పూర్తిగా వేస్ట్ అయింది. థియేటర్ల నుంచి అయితే పైసా ఆదాయం రాలేదు.దీంతో కొంత కాలం ప్రొడక్షనే ఆపేశారు ప్రసాద్. మళ్లీ చాలా గ్యాప్ తర్వాత ఆయన నిర్మాణంలో ‘జాక్’ మూవీ తెరకెక్కింది. ఇది కూడా కొన్ని కారణాల వల్ల ఆలస్యం అయింది. ఎట్టకేలకు ఏప్రిల్ 10న ‘జాక్’ను రిలీజ్ చేయాలని చూస్తుండగా.. ‘గాండీవధారి’ నష్టాలు దీనికి అడ్డం పడుతున్నాయి. ఈ సినిమాను కొని నష్టపోయిన గోదావరి ప్రాంత డిస్ట్రిబ్యూటర్లు ఫిలిం ఛాంబర్లో ఫిర్యాదు చేశారట. రికవరబుల్ అడ్వాన్స్ కింద సినిమాను కొన్న తాము పూర్తిగా పెట్టుబడి నష్టపోయామని.. తమకు డబ్బులు వెనక్కివ్వలేదని.. ఆ సెటిల్మెంట్ జరిగే వరకు ‘జాక్’ మూవీని రిలీజ్ చేయొద్దని పంచాయితీ పెట్టినట్లు సమాచారం. ఇలాంటి సెటిల్మెంట్ల విషయంలో ఛాంబర్ సీరియస్‌గానే ఉంటుంది.

## ‘టెస్ట్’ మ్యాచులో ఓడిపోయిన ప్రేక్షకుడు

ఆర్ మాధవన్, నయనతార, సిద్దార్థ్. ఈ మూడు పేర్లు చాలు ఒక కంటెంట్ మీద ఆసక్తి పుట్టి సినిమా చూసేలా చేయడానికి. ఇక అది ఓటిటిలో ఇంట్లో కూర్చుని ఎంజాయ్ చేసే సౌలభ్యంతో వస్తే అంతకంటే ఏం కావాలి. నెట్ ఫ్లిక్స్ ‘టెస్ట్’ని ప్రమోట్ చేసినప్పుడు మూవీ లవర్స్ దీని మీద ఆసక్తి కనబరిచారు. నిజానికిది థియేటర్ రిలీజ్ చేయాలనే ఉద్దేశంతో ప్లాన్ చేసుకున్నారు. కానీ రకరకాల కారణాల వల్ల వాయిదాలు పడుతూ వచ్చి ఆఖరికి డిజిటల్ కు దారి వేసుకుంది. ఎస్ శశికాంత్ దర్శకత్వం వహించిన ఈ స్పోర్ట్స్ కం ఎమోషనల్ డ్రామా కేవలం క్యాస్టింగ్ వల్ల హైప్ తెచ్చుకుంది. అయితే దురదృష్టవశాత్తు ప్రేక్షకుడిని ఓడించింది. ఎలాగో చూద్దాం. కథ విషయానికి వస్తే టీచర్ కుముద (నయనతార), సైంటిస్ట్ శరవణన్ (మాధవన్) భార్యా భర్తలు. సంతానం ఉండదు. సరోగసి కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. స్టార్ క్రికెటర్ గా పేరున్న అర్జున్ (సిద్దార్థ్) ఇండియా టీమ్ లో స్థిరమైన స్థానం సంపాదించుకోలేక ఫామ్ తో ఇబ్బంది పడుతూ ఉంటాడు. ఊహించని పరిణామాల మధ్య బెట్టింగ్ మాఫియా వీళ్ళ జీవితంలోకి ప్రవేశిస్తుంది. అర్జున్ కొడుకుని శరవణన్ కిడ్నాప్ చేసే విచిత్రమైన పరిస్థితులు తలెత్తుతాయి. దీనికి ఇండియా పాకిస్థాన్ మధ్య జరిగిన టెస్టు మ్యాచుకు ముడి ఉంటుంది. అదేంటి, సంబంధం లేని వీళ్ళ మధ్య ఎందుకిలా జరిగిందనేది అసలు స్టోరీ. పాయింట్ పరంగా కొంచెం ఆసక్తికరంగా నడిపించే స్కోప్ ఉన్నప్పటికీ దర్శకుడు ఎస్ శశికాంత్ ఆ దిశగా బలమైన కథనం రాసుకోలేదు. దాని ఫలితంగా సన్నివేశాల్లో ఎమోషన్ లేక ఏదో భారంగా గడిచిపోతున్న ఫీలింగ్ కలుగుతుంది. సిద్దార్థ్, నయన్, మాధవన్ తమ పెర్ఫార్మన్స్ తో ఓ మోస్తరుగా నెట్టుకొచ్చారు.

